Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 47

బుధవారం
జూలై,26,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## యువతా తస్మాత్ జాగ్రత్త

### సైబర్ నేరగాళ్లు పొంచివున్నారు
### సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన యువతి

భీమదేవరపల్లి 25 (ప్రజామంటలు): మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి ఆన్లైన్లో జాబ్ కోసం వెతుకుతుండగా ఆమె మొబైల్ కు ఒక గుర్తు తెలియని నంబర్ నుండి ఒక మెసేజ్ వచ్చింది. జాబ్ కోసం రిజిస్ట్రేషన్ ఫీజు కింద పేటీఎం ద్వారా రూ .లు 2000, తర్వాత 4000, ఆ తర్వాత 8000 మొత్తంగా రూ.లు 41,800 చెల్లించింది. చివరికి అది అంతా మోసం అని తెలిసి సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసింది. సైబర్ క్రైమ్ పై యువతి ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.



## మణిపూర్‌పై పార్లమెంటులో ప్రధాని సమగ్ర ప్రకటన చేయాలి : ఖర్గే

న్యూఢిల్లీ : మణిపూర్ హింసాకాండపై పార్లమెంటు ఉభయ సభల్లోనూ సమగ్ర ప్రకటన చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోడీని కోరారు.ఈశాన్య ప్రాంతంలో పరిస్థితి భయంకరంగా ఉందని, మణిపూర్ హింసాకాండ ప్రభావం ఇతర రాష్ట్రాలపై కూడా పడుతోందని అన్నారు. దేశంలో సున్నితమైన సరిహద్దులను కలిగిన రాష్ట్రాలకు ఇది మంచిది కాదని అన్నారు. 83 రోజులుగా మణిపూర్ హింసాకాండతో అట్టుడికిపోతుందని, ఈ పరిస్థితులపై పార్లమెంటులో ప్రధాని సమగ్ర ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు, వాతావరణం మెరుగయ్యేం దుకు తమ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టిందో ప్రధాని మోడీ ప్రకటించాల్సి వుందని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ వీడని పట్టు- బీజేపీ దిగని మెట్టు..!

## మణిపూర్‌పై పార్లమెంట్‌లో ఆగని రగడ

న్యూఢిల్లీ:దేశవ్యాప్తంగా కలకలం రేపుతు న్న మణిపూర్ ఘటనలపై మంగళవారం కూడా బీఆర్ఎస్ పట్టు వీడలేదు-కేంద్రం మెట్టు దిగలేదు. పార్లమెంట్‌లో ఇదే అంశంపై రగడ చెలరేగింది. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఎంపీ నామ నాగేశ్వ రరావు నేతృత్వంలో, అటు రాజ్యసభలో కె.కేశవరావు ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. మణిపూర్ ఘటన లపై చర్చ జరిపి వాస్తవాలను ప్రజల ముందుం చాలని ఎంపీలు డిమాండ చేశారు. ఇరు సభల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున వాయిదా తీర్మానం ఇచ్చారు. స్పీకర్ తీర్మానాన్ని అంగీకరిం చకుండా, చర్చ జరపకుండా సభను పదే పదే వాయిదా వేయడంపై ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని నామ నాగేశ్వరరావు ఆరోపించారు. ప్రభుత్వానికి జవాబుదారీతనం లేకుండా పోయిందని ఆక్షేపిం చారు. రాజ్యసభ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌కు బీఆర్ఎస్ ఎంపీలు సంఘీభావం ప్రకటిం చారు. పార్లమెంట్ ఆవరణ లోని గాంధీ విగ్రహం వద్ద ఆప్ ఎంపీలతో పాటు కూర్చుని మద్దతు తెలిపారు.



సంజయ్ సింగ్‌పై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో ఎంపీలు కేకే, నామ నాగేశ్వరరావుతో పాటు సంతోష్ కుమార్, సురేష్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, బండి పార్థసారధి రెడ్డి, దామోదర్ రావు , ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్, పోతుగంటి రాములు, పసునూరి దయాకర్, వెంకటేష్ నేత, మన్నె శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ రెడ్డి,రవిచంద్ర, మాలోత్ కవిత తదితరులు పాల్గొన్నారు. దీంతో పలు మార్లు వాయిదా పడి చివరికి మంగళవారానికి పూర్తిగా వాయి దా పడ్డాయి. అంతకు ముందు ఆప్ రాజ్యసభ నేత సంజరు సింగ్‌ను ఈ సమావేశాలు ము గిసేంతవరకు సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రకటించడం ప్రతిపక్షాలకు పుండు మీద కారం చల్లినట్టయింది. మణిపూ ర్‌లో భయానక పరిస్థితిపై దేశమంతా ఆందో ళనతో ఉంటే బిజెపి ఎంపీలు అంతగా ప్రాధా న్యత లేని అంశాలను ముందుకు తెచ్చి దీనిపై చర్చించాలని నోటీసులిచ్చారు. అధికార పక్ష సభ్యులు ఇచ్చిన నోటీసులను సాకుగా చూపి ప్రతిపక్షాల డిమాండ్‌ను రెండు సభల్లోనూ సభాధిపతులు తోసిపుచ్చా రు. రాజస్థాన్, పశ్చిమబెంగా ల్‌లో దాడులు, పాట్నాలో ఆందోళనపై పోలీసుల దాడి, చత్తీస్‌గఢ్‌లో నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు, రాజస్థానాలో శాంతి భద్రతలపై బిజెపి ఎంపీలు ఇచ్చిన 11 నోటీసులు తన పరిశీలనలో ఉన్నందున మణిపూర్ హింసపై సిపిఎం ఎంపి వి శివదాసన్ ఇచ్చిన నోటీస్‌ను తిరస్క రిస్తున్నట్టు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తెలిపారు. రూల్ 267 కింద 27 నోటీసులు తన వద్దకు వచ్చాయని, మల్లి కార్జున ఖర్గే, జాన్ బ్రిట్టాస్, ఎడి సింగ్‌వంటి నోటీసులు ఇచ్చిన ఎంపిల పేర్లను చదువుతున్న సందర్భంలో టిఎంసి ఎంపి డెరిక్ ఓబ్రెయిన్ జోక్యం చేసుకుని బిజెపి ఎంపీల పేర్లను పార్టీ పేరుతో సహాచదివారు, ప్రతిపక్ష ఎంపిల పేర్లు చదివేటప్పుడు మాత్రం పార్టీ పేరును ఎందుకు జోడించటం లేదని ప్రశ్నిం చారు. దీంతో ప్రతి పక్ష ఎంపీలంతా డెరిక్ ఓబ్రెయిన్‌కు మద్దతుగా నిలిచారు.



## మోడీజీ మీకు సాయం కావాలంటే మమ్మల్ని పిలవండి : రాహుల్

న్యూఢిల్లీ: విపక్షకూటమి ఇండియాపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ పేర్లతో తమ కూటమిని పోల్చడంపై మం డిపడ్డారు. " మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను మా కూట మి నియంత్రిస్తుంది. బాధిత మహిళల , చిన్నారుల కన్నీళ్లను తుడవ గలుగుతుంది. ప్రజలందరికీ ప్రేమను పంచుతుం ది.మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పు తుంది. మేము భారతీయులం. ప్రధాని మోడీ మీకు ఎలాంటి సహాయం కావాలన్నా మమ్మల్ని పిలవండి " అని ట్విటర్ వేదికగా తెలిపారు. పార్లమెంట్‌లో మణి పూర్ అంశంపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రతిపక్ష ఎంపీలు నిరసన చేపట్టారు. దీంతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నందున ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యం లేకుండా ముందుకెళ్లే విపక్షాలను ఇంతవరకు చూడలే దని మంగళవారం నిర్వహించిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన వ్యాఖ్యానిం చారు." విపక్షాలు అధికారం లోకి రావాలనుకోవడం లేదు. సహాయం కావాలన్నా మమ్మల్ని పిలవండి " అని ట్విటర్ వేదికగా తెలిపారు. పార్లమెంట్‌లో మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రతిపక్ష ఎంపీలు నిరసన చేపట్టారు. దీంతో పార్ల మెంట్ కార్యకలాపాలకు అంతరాయంఎప్పటికీ విపక్షం లోనే ఉండాలని అవి నిర్ణయించుకున్నట్టు కనిపిస్తోంది. పేరులో ఇండియా (ఐఎన్‌డిఐఎ) ఉంటే సరిపోదు. వారు దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆ పదాన్ని ఉపయోగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ , వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది" అంటూ విపక్షాలను ఉద్దేశించి ప్రధాని తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయంతెలిసిందే.

### మేఘాలయ సిఎం

## ఆఫీసుపై దాడి...

### 18 మంది నిందితుల అరెస్టు



న్యూఢిల్లీ: పశ్చిమ మేఘాలయాలోని తురా పట్టణంలో ముఖ్యమంత్రి కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఇద్దరు బిజెపి మహిళా మోర్చ కార్యకర్తలతోసహా 18 మందిని అరెస్టు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు మంగళవారం తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయంపై జరిగిన దాడి సంఘ టనలో ఐదుగురు పోలీసులు గాయపడ్డారని ఆ అధికారి తెలిపారు.సోమవారం రాత్రి ముఖ్యమంత్రి కా ర్యాలయం ఉన్న భవనంపై దాడికి పురిగొల్పారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్ నాయకుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తురా పట్టణాన్ని మేఘాలయాకు శీ తాకాల రాజధాని చేయాలని డిమాండు చేస్తున్న అచిక్‌కాన్షియస హెూలిస్టికల్లీ ఇంటెగ్రేటెడ్ క్రిమ, గరో హిల్స్ స్టేట్ మూమెంట్ క మిటీ నాయకులతో ముఖ్యమంత్రి కె సంగ్మా చర్చలు జరుపుతున్న సమయంలో ఈ దాడి జరిగింది.

### సీఎం కేసీఆర్ నేతృత్వంలో..

## అన్ని కులాలకు పెద్దపీట : మంత్రి సబితా

బాలాపూర్: సీఎం కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నా రని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరామ కాలనీ వివిధ పార్టీ లకు చెందిన పెద్ద ఎత్తున కురువ సంఘం కుటుంబ సభ్యులు.జల్ పల్లి మాజీ సర్పం చ్, ప్రస్తుత మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, జల్ పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్ ఆధ్వర్యంలో మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారినీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కురువ సంఘ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మహేశ్వ రం అభివృద్ధి మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమని భావించి



పార్టీలో చేరామని వారు తెలిపారు. ముఖ్యంగా కుల సంఘాలకు భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయిం చినందుకు మంత్రికి హర్షధ్వానాల మధ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కొరకు కష్టపడి పని చేయాలని, పార్టీలో పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. దేశం లో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మంత్రి కొనియాడారు.

## ప్రజానాడి






## ప్రతిపక్ష కూటమి

### 'ఇండియా' పై ప్రధాని విమర్శలు

న్యూఢిల్లీ: ప్రతిపక్ష కూటమి 'ఇండియా' పై ప్రధా ని మోడీ విమర్శనాస్త్రాలు సంధించారు. మంగళవారం జరి గిన బిజెపి పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. ఇండి యన్ ముజాహిద్దిన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల్లోనూ ఇండియా పేరు ఉందంటూపతిపక్షాల కూటమికి సరైన దిశ లేదని అన్నారు. ఇటీవల 26 ప్రతిపక్ష పార్టీలు 'ఇండియా' పేరుతో కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. ఇండియన్ ముజాహిద్దిన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల్లోనూ ఇండియా పేరు ఉందంటూ 'ఇండియా'పై విమర్శలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఈస్ట్ ఇండి యా కంపెనీ లాంటి పార్టీలను కూడా విదేశీయులు కూడా ప్రారంభించారని, దేశం పేరును వాడుకుని ప్రజల్ని తప్పుదోవ పట్టించలేరంటూ ప్రధాని తన అక్కసును వెళ్లగక్కారు.

### త్వరలో కెసిఆర్ చేతుల మీదుగా మీడియా అకాడమీ

## భవన ప్రారంభోత్సవం

- అల్లం నారాయణ

హైదరాబాద్: హైదరాబాద్‌లోని నాంపల్లి చాపల్ రోడ్డులో పాత ప్రెస్ అకాడమీ స్థానంలో నిర్మించిన మీడియా అకాడమీ భవ నం ప్రారంభోత్సవానికి సిద్ధమైందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. మంగళవారం భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్, అశోక్ రెడ్డి ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. త్వరలో మీడియా అకాడమీ భవనం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకుంటామని తెలిపారు. వేయి గజాల స్థలంలో నాలుగు అంతస్తుల్లో 29548 చదరపు అడుగుల్లో కార్పొరేట్ భవనంలా నిర్మించారన్నారు. భవనం ప్రారంభోత్సవానికి విచ్చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాత అకాడమీ



భవనంలో ఫిబ్రవరి 2015లో జరిగిన అకాడమీ మొదటి సర్వసభ్య సమావేశంలో కొత్త భవనం నిర్మించాలని సూచించారని గుర్తు చేశారు.

ఈ క్రమంలో 2017లో భవన నిర్మాణానికి 15 కోట్లు విడుదల చేశారని, ముఖ్యమంత్రి కేసీఆర్ కర్త, కర్మ, క్రియగా ఈ భవనం రూపుదిద్దుకుందన్నారు.

భవనంలో జర్నలిస్టుల కోసం నాలుగు తరగతి గదులు, కార్యాలయ సిబ్బంది కోసం ఒక అంతస్తు. రెండంతస్తుల్లో కలిపి 250 మంది కూర్చునే సామర్థం గల ఆడిటోరియం, గ్రంథాలయం, చైర్మన్, తదితరులకు ప్రత్యేక గదులు నిర్మించా రని వివరించారు. తరగతి గదుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ప్రత్యేక గదిని కూడా నిర్మించారన్నా రు.

## విశ్వబ్రాహ్మణ పురోహిత ఆత్మీయ సమ్మేళనం



**భీమదేవరపల్లి జూలై 25 (ప్రజామంటలు)**
మండలంలోని కొత్తపల్లి శ్రీ దత్తసాయి ఆలయ క్షేత్ర ఆవరణలో హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత ఆత్మీయ సమ్మేళనం అర్చకులు కోంద్ర కోటేశ్వర చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పురోహితులు వెలిశోజు ఓంకారాచార్యులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు గాయత్రి మాత ఆదిశంకరాచార్యులు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ సనాతన విశ్వబ్రాహ్మణ సాంప్రదాయాన్ని హైందవ ధర్మాన్ని పాటిస్తూ సంఘంగా ఏర్పడి పలువురికి స్ఫూర్తిగా నిలవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో మారోజు రాజ్ కిరణ్, రాంపల్లి పవనా చార్యులు, శ్రీ రామోజు శ్యాంసుందర్, రమణా చార్యులు చక్రాచారి, హరీష్ చారి, శివకృష్ణ, వాస్తు రమేష్, స్వరూపా చారి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ




**భీమదేవరపల్లి జూలై 25 (ప్రజామంటలు):**
మండలంలోని ముల్కనూరులో నివాసముంటున్న నిరుపేద, మేస్త్రి పని చేస్తున్న ఏంపెల్లి గణేష్ మృతి చెందగా భార్యా రమ పిల్లలు అతని సంపాదనపైన ఆధారపడి జీవిస్తున్నారు. పేద కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ ఉప్పుల ప్రవీణ్ మాట్లాడుతూ, మండలంలోని ప్రముఖులు, వ్యాపార మిత్రులు నిరుపేద కుటుంబాలకు చేయూతను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ లయన్స్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, సెక్రటరీ మోర కుమార్, రెండవ వైస్ ప్రెసిడెంట్ గుడికందుల కిషోర్, కో.ఆర్డినేటర్ ఉడుత శ్రీనాథ్ లు పాల్గొన్నారు.

## పీవీ స్వగ్రామంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి జూలై 25 (ప్రజామంటలు)**
తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలిక శాఖ మాత్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మండలంలోని పీవీ స్వగ్రామం వంగరలో బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు కండే చక్రపాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆలూరి రజిత ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ....కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రాన్ని ఐటి రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో గ్రామ ఉపసర్పంచ్ నల్లగోని రాజు, ఎంపీటీసీ నల్ల కౌసల్య వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కండె రమేష్, బీఆర్ఎస్ మండలశాఖ సహాయ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ పాలకవర్గం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కడారి బాబు, గజ్జల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జయంతి

**సికింద్రాబాద్ జూలై 25 (ప్రజామంటలు)**
జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, ముదిరాజ్ ల ఆత్మబంధువు ఎర్ర సత్యం 66వ జయంతిని మంగళవారం సికింద్రాబాద్ లో ముదిరాజ్ సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిన్న వయస్సులోనే ఎమ్మెల్యే పదవిని అధిష్టించి, అగ్రవర్ణాల అహంకారానికి ఎదురొడ్డి పోరాడి, అమరుడైన ఎర్ర సత్యం



ముదిరాజ్ ల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు వక్తలు కొనియాడారు. జడ్చర్ల సింహంగా ప్రజల మదిలో స్థానాన్ని పదిలపరుచుకున్న ఎర్ర సత్యం తెలుగుదేశం అధినేత, మాజీ సీఎం నందమూరి తారకరామారావు కు కుడి భుజంగా ఉండేవారని వారు పేర్కొన్నారు. ముదిరాజ్ ల దైవం పండుగ సాయన్న అంతటి పేరు సంపాదించుకున్న గొప్ప వ్యక్తి ఎర్ర సత్యం అని కొనియాడారు. కార్యక్రమంలో జాతీయ కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాస రాజ్, నాగరాజు, తుమ్మల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ ..... ఓ సైనికుని భార్యకు రక్షణ కల్పించలేరా?



**జనగామ జూలై 25 (ప్రజామంటలు)**
దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడుతున్న ఓ సైనికుడి భార్యను వివస్త్రను చేసి అతి దారుణంగా ఆటవికంగా హతమార్చితే ప్రధాని మోడీ మౌనం వహించడం సిగ్గుచేటని, సైనికుడి కుటుంబానికి రక్షణ ఇవ్వలేని బీజేపీ ప్రభుత్వాన్నిగద్దె దించాల్సిందేనని బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం మండిపడ్డారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో మణిపూర్ సంఘటనలపై బీఎస్పీ జనగామ నియోజకవర్గం ఇంచార్జీ జేరిపోతుల కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్దయ్య పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జనగామ జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ మైనార్టీ జేఏసీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం కావాలనే దళితులు గిరిజనుల పై దాడులు చేయిస్తుందని ఆరోపించారు. మణిపూర్ ఘటనల వెనుక బీజేపీ కుట్ర స్పష్టంగా కనబడుతోందని తెలిపారు. దేశానికి ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాడిన కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న ఓ సైనికుడి కుటుంబానికి ఆతని భార్యను వివస్త్రను చేసి చంపేశారంటే దేశంలో బీజేపీ ప్రభుత్వ దురాఘాతాలు పెచ్చుమీరాయని, వెంటనే కేంద్ర ప్రభుత్వం మణిపూర్ ముఖ్యమంత్రి వీరాన్ సింగ్ పై ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని, మణిపూర్ లో కేంద్ర ప్రభుత్వం శాంతి సామరస్యాలను నెలకొల్పాలని, ప్రజలకు రక్షణ కల్పించి భరోసానివ్వాలని, దేశవ్యాప్త అల్లర్లు అఘాయిత్యాలకు భారత ప్రభుత్వం మోడీ అమిత్ షా బాధ్యత వహించాలని, బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు చైతన్యవంతమై అప్రమత్తం కానంతవరకు ఇలాంటి దాడులు జరుగుతూనే ఉంటాయని, ఇలాంటి వాటిని రూపుమాపడం కోసం బాబాసాహెబ్ మనకు ఇచ్చిన ఆయుధం “ఓటు” ద్వారానే ఈ పాలకులకు బుద్ధి చెప్పి బహుజన రాజ్యాన్ని సాధించినప్పుడే ప్రజలకు రక్షణ కలుగుతుందని ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బీఎస్పీ నాయకులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మడిపడిగా చంద్రశేఖర్, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఇరుగు మహేందర్, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ రవి, మండల అధ్యక్షులు మామిడి సుధాకర్, పిన్నింటి నీలాద్రి ,రోడ్డు సుధాకర్, వల్లూరి స్వామి, గనపాక స్వామి పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ శివలింగయ్య

**జనగామ జూలై 25 (ప్రజామంటలు):**
జనగామ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మంగళవారం ఆదేశించారు. అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. నర్మెట్ట మండలం వెల్దండ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వలన వెల్దండ-కేసిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో రోడ్డుపైకి బ్యాక్ వాటర్ రావడంతో ముందస్తు చర్యలో భాగంగా ఆ రహదారి నీ మళ్లించడం జరిగిందని, కేశిరెడ్డిపల్లికి వయా వడ్లకొండ, కన్నెబోయిన గూడెం, ద్వారా ప్రజలు వెళ్ళుటకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. వెల్దండ - కేశిరెడ్డి పల్లె రహదారిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్ ను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇస్తూ రిజర్వాయర్లోకి ఎవరిని అనుమతించవద్దని ఎప్పటికప్పుడు రిజర్వాయర్ నీటి మట్టాన్ని నమోదు చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. వరద ప్రవాహం వల్ల నీటిమట్టం పెరిగితే పరిస్థితులను బట్టి గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదలాలని సూచించారు తద్వారా సమీప గ్రామాల వారికి రహదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎప్పటికప్పుడు



టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని కలక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను నమోదు చేసుకుని వెంటనే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం, అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు నర్మెట, చిల్పూర్ తాసిల్దార్లు పి. శ్రీనివాస్, దేవా, ఇరిగేషన్ ఇంజనీర్లు సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

## ఐ.ఎఫ్.డబ్ల్యూ.జె.యూ. జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శిగా భరత్ కుమార్ శర్మ



**హైదరాబాద్ జూలై 25 (ప్రజామంటలు)**
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శిగా తెలంగాణకు చెందిన స్టూడియో 18 సీఈఓ భరత్ కుమార్ శర్మ ఎన్నికయ్యారు. 132 వ నేషనల్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి మరో పదవి లభించింది. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఐ.ఎఫ్.డబ్ల్యూ.జె. జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపురం నరసింహ ప్రతిపాదనల మేరకు జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునయ్య సెక్రెటరీ జనరల్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణకు చెందిన భరత్ కుమార్ శర్మకు ఐఎఫ్డబ్ల్యూజే అడిషనల్ జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించారు. తక్షణమే ఈ పదవి అమలులోకి వస్తుందని జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య సెక్రెటరీ జనరల్ పాండేజీ తెలిపారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ శర్మ మాట్లాడుతూ.... తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ టీ ఐ జేయూ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొనసాగుతున్న భరత్ కుమార్ శర్మను జాతీయ నాయకత్వం గుర్తించి నియామకం చేసిన ఐఏఫ్ డబ్లూ జాతీయ అధ్యక్షులు, కార్యవర్గానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమౌళి గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణకు పెద్ద పదవిలో నియామకం చేసినందుకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య, కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల ప్రెస్ క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు లు భరత్ కుమార్ శర్మను అభినందించారు

## మణిపూర్ సంఘటనలకు నిరసనగా జనగామలో క్రైస్తవుల భారీ ర్యాలీ

**జనగామ జూలై 25 (ప్రజామంటలు):**
మణిపూర్ లో జరిగిన సంఘటనలకు నిరసనగా మంగళవారం జనగామ లో జరిగే క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించారు. జనగామ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్, ఉన్డ్రుపుర బాప్టిస్ట్ చర్చి కమిటీ,స్టాండింగ్ కమిటీ జనగామ సంయుక్త ఆధ్వర్యంలో బస్టాండు నుండి నెహ్రూ పార్క్ మీదుగా కలక్టరేట్ వరకు శాంతి ర్యాలీ నినాదాలతో కొనసాగింది. అనంతరం జిల్లా కలక్టర్ శివలింగయ్య కు వినతిపత్రం అందించారు. హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ, బిఎస్పి నాయకులు జేరిపోతుల కుమార్, నిర్మాల రత్నం, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ, జనగామ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోంగరి మోజెస్, కార్యదర్శి జీ. నర్సింగరావు, ఉంద్రు పుర బాప్టిస్ట్ చర్చి డా. పి. ఫిలిప్, డా. నల్ల జాన్, కె. ఎం జాన్, డా. దేవసహ




యం, ఎస్. దేవదానం, డా. సంజీవ్ కుమార్, సి.హెచ్. ప్రభాకర్, బాలస్వామి, కరుణాకర్, లాజర్ నవీన్, బక్క ప్రవీణ్ కుమార్ బక్క శ్రీను, కరోల్ల జాన్, బక్క లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు.

## న్యూ ఇండియా అశ్యూరెన్స్ కంపెనీలో ఫ్రీ మెడికల్ క్యాంపు



**సికింద్రాబాద్ జూలై 25 (ప్రజామంటలు)**
బాలానగర్ లోని ప్రభుత్వ సాధారణ భీమా సంస్థ న్యూ ఇండియా అశ్యూరెన్స్ కంపెనీ కార్యాలయంలో మంగళవారం సన్షైన్, కిమ్స్ ఆసుపత్రుల సహాకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ కార్యాలయం లోని 75 మంది సిబ్బందికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, జనరల్ చెకప్ పరీక్షలను నిర్వహించి, మందులను అందచేశారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ జి. ముత్తు కృష్ణన్, డివిజనల్ మేనేజర్ గంగారాం, డెవలప్మెంట్ ఆఫీసర్ మల్లికార్జున్ దీక్షిత్, నాగలక్ష్మీ, శ్రీదేవి,మౌనిక, అవినాష్, నాగేందర్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి అధికారుల నిర్లక్ష్యమేనని బాధిత రైతు ఆరోపణ



**గొల్లపల్లి జూలై 24 (ప్రజామంటలు)**
మండలంలోని రాపల్లి రెవెన్యూ పరిధిలో గొల్లపల్లి-శకల రోడ్లో ఉన్న విద్యుత్ ట్రాన్సర్ వద్ద కళ్ళు భూమయ్య కు చెందిన ఎద్దు విద్యుత్ ఘాతం సోకి అక్కడికక్కడే మృతి చెందింది. రైతు పొలంకు ఎద్దులను తీసుకుపోతున్న క్రమంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫారం వద్ద ఉన్న పచ్చగడ్డి మేయడం ప్రయత్నించడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురి అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది. ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడంతోనే తన ఎద్దు మృతి చెందిందని తనకు సుమారు 50 వేల వరకు నష్టం వాటిలిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్లే తన ఎద్దును పోగొట్టుకోవాల్సి వచ్చిందని బాధిత రైతు ఆరోపించాడు.

## రాష్ట్రంలో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలితపస్



**జగిత్యాల జూలై 25 (ప్రజామంటలు)**
రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక తహసిల్దార్ జగిత్యాల కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియపరచి మండల తాహసిల్దార్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... తక్షణమే పిఆర్సి కమిటీ వేయాలని, ఐ.ఆర్. వర్తింపజేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు పరచాలని, ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతన డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పట్టణ మండల శాఖ అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు శనిగరపు రాజేందర్, నాగమల్ల రమేష్, కొండూరి రజినీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరేందర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య, జిల్లా నాయకులు తీగల శ్రీనివాస్, రాచర్ల శ్రీనివాస్, మునీందర్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా అన్నోన్ ప్రాపర్టీల 70 స్క్రాప్ వాహనాలు వేలం ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల జూలై 25 (ప్రజామంటలు)**
అన్నోన్ ప్రాపర్టీ కింద జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న మొత్తం 70 వాహనాలపై చట్టపరమైన విధానాలను అనుసరించి కేసు నమోదు చేయడం జరిగిందని, గత ఆరు నెలల నుండి పై వాహనాల గురించి ఎవరు రానందున అన్నోన్ స్క్రాప్ (సొంతదారుడు తెలియని, వదిలివేయబడిన) వాహనములు గా పరిగణించి వేలం వేయడం జరుగుతుందని తేదీ: 02-08-2023 (బుధవారం) రోజున ఉదయం 10:00 గంటలకు జిల్లా కేంద్ర0లో గల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో వేలం వెయబడును అని జిల్లా ఎస్పీ తెలిపారు. బహిరంగవేలంలో పాల్గొనలనుకునేవారు, వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు ( కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదం పొందినది) వెంట తీసుకొని రాగలరు. ఇతర వివరాల గురించి 8247870840 నంబర్ కి సంప్రదించగలరు.

# నాయీబ్రాహ్మణ కులవృత్తి మీద కేవలం నాయీబ్రాహ్మణులకే హక్కును కల్పించాలి కరీంనగర్ లో భారీ ర్యాలీ





చిగురుమామిడి జూలై 25 (ప్రజామంటలు)

తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంపాల నర్సయ్య, సింగిరాల వెంకటస్వామి ల ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ వర్షం కురుస్తున్న అప్పటికి వర్షంలోనే తడుస్తూ నాయీబ్రాహ్మణులు పెద్దఎత్తున క్షౌరవృత్తి మీద పేటెంట్ హక్కును కల్పించాలని ధర్నా చేసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.... నాయీబ్రాహ్మణులు చేసుకునే క్షౌరవృత్తి అనేది సనాతన ఆచారంగా కొన్ని వందల సంవత్సరాల నుండి పారంపర్యంగా వస్తున్నటువంటి వృత్తి. ఇప్పుడు కొన్ని కార్పొరేట్ సంస్థలు ఇబ్బడి ముప్పడిగా ఈ వృత్తిలోకి చొరబడి నాయీబ్రాహ్మణులు చేసుకునే క్షౌరవృత్తిని దోపిడి చేస్తున్నారు. గ్రామాల నుండి పట్టణాల వరకు నాయీబ్రాహ్మణుడు తన కులవృత్తి ద్వారా ఈ సమాజానికి సేవ చేస్తున్నాడు. మనిషి పుట్టుక నుండి చావు వరకు నాయీబ్రాహ్మణుడు లేనిది ఏ కార్యము జరగదు. ఇలాంటి సందర్భాలలో కార్పొరేట్ సంస్థలవారు ఎవ్వరు కూడ సనాతన ఆచారంగా వస్తున్న శుభాశుభ కార్యాలను చేయరు. వారి లక్ష్యం కేవలం వృత్తితో సంబంధం లేకుండా డబ్బులు సంపాదనే. కానీ నాయీబ్రాహ్మణుడు ఊరును వాడను పట్టుకుని ఈ కులవృత్తి ద్వారా సమాజానికి సేవ చేస్తున్నారు. ఇటువంటి సందర్భంలో నాయీబ్రాహ్మణ కులవృత్తిని కాపాడాలని అదేవిధంగా ఈ కార్పొరేట్ సంస్థలను ఈ వృత్తిలోకి రాకుండా నియంత్రించాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఇదివరకే అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చింది. ఇంతలో ముందు పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన ఈ కార్పొరేట్ సెలూన్ లు ఇప్పుడు జిల్లాలకు మండలాలకు విస్తరించి నాయీబ్రాహ్మణ కులవృత్తిని దోపిడీ చేసే చేస్తున్నారు. ప్రభుత్వం రజకులను, నాయీబ్రాహ్మణులను ఇప్పటి వరకు సమాన దృష్టితో చూస్తూ వస్తున్నాయి. కానీ ఇటీవల రజకులకు చేసుకొనే వారి వృత్తిని వేరే ఇతర కులస్తులు నిర్వహించరాదని ప్రత్యేకమైన చట్టాన్ని ప్రభుత్వం జారీ చేసి నాయీబ్రాహ్మణును మాత్రం ఆ జీవో పరిధిలోకి తీసుకు రాకపోవడం యావత్ నాయీబ్రాహ్మణ సమాజం జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ జీవోను ఇవ్వడంలో రజక కులస్తులకు ఒక న్యాయం, నాయీబ్రాహ్మణులకు ఒక మరో న్యాయం చేయటాన్ని యావత్ నాయీబ్రాహ్మణ సమాజం తీవ్రంగా ఖండిస్తుంది. ఈరెండు కులాలు గ్రామీణ స్థాయి నుండి, పట్టణ స్థాయి వరకు గ్రామాలను పట్టుకొని సమాజ సేవ చేస్తున్నటువంటి కులాలే, అటువంటి కులాలను వేరే చేసి చూడడం ప్రభుత్వ పెద్దలకు తగదని వారన్నారు. నాయీబ్రాహ్మణులు అన్ని ఆర్థికంగా రాజకీయంగా ఇలా అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని నాయీబ్రాహ్మణులను అన్ని రంగాలలో పైకి తీసుకు రావాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే ఉన్నదని నాయీబ్రాహ్మణ కులవృత్తికి పేటెంట్ హక్కు కల్పించినట్లయితే ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అలా చేయడం ద్వారా కులవృత్తిని రక్షించడానికి ప్రభుత్వం ఎంతో మేలు చేసిన వారు అవుతారని వారు అన్నారు. రాజకీయంగా కూడ నాయీబ్రాహ్మణులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వం పైనే ఉంది కనుక వెంటనే ప్రభుత్వం అన్ని విషయాలను ఆలోచన చేసి నాయీబ్రాహ్మణ కులవృత్తి మీద కేవలం నాయీబ్రాహ్మణులే నిర్వహించుకునే హక్కు ఉండే విధంగా ఒక ప్రత్యేకమైన జీవోను ఇచ్చి ఈ సమాజాన్ని ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. లేనియెడల ఈఉద్యమాన్ని ఇతర జిల్లాలకు విస్తరించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయీబ్రాహ్మణులను ఏకం చేసి క్షౌరవృత్తి పైన పేటెంట్ హక్కు తోపాటు ప్రభుత్వ పెద్దలు ఇదివరకే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన సమస్యలను పరిష్కరించేంతవరకు తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయీబ్రాహ్మణులను ఏకం చేసి పోరాడుతూనే ఉంటుందని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గర్శకుర్తి శంకర్, శ్రీరాముల బాలసురేందర్, జంపాల శంకర్, శ్రీరాముల రమేష్, ముత్యాల లక్ష్మణ్, నడిగొట్టు కుమార్, అందుర్తి గంగాధర్, శ్రీరాముల ముని, సమ్మెట లక్ష్మణ్, గర్శకుర్తి రాజశేఖర్, కొత్వాల అశోక్, శ్రీరాముల నరహరి, కళ్యాణం శ్రీనివాస్, మందపెల్లి అంజయ్య, గర్శకుర్తి విద్యాసాగర్, స్వయంకృషి గడ్డం విరేందర్, రాసమల్ల కిషన్, కడారి శంకర్, శావనపల్లి రాజు, గడ్డం అంజన్న, ముల్లంకుల కనకయ్య, గుంజపడుగు మహేందర్, మండలాల అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, చెరుకు రమేష్, రాచకొండ శ్రీనివాస్, కంది నాగరజు, నారయణదాస్ కార్తిక్, తూముల శ్రవణ్, నారాయణదాస్ మహేందర్, కొత్వాల ఆంజనేయులు, సమ్మెట చంద్రమౌళి, శ్రీరాముల శ్రీనివాస్, అవుదుర్తి గోవర్ధన్, తూముల మనిసాయి, సొన్నాయిల భారత్, ఇన్నారపు మధు, గుంజపడుగు పవన్ కుమార్, సమ్మెట శివ, కర్మిల్ల రాజు, అవుదుర్తి వేణు, సముద్రాల రావి, నారాయణదాస్ శివ, తాంగేలపల్లి గణేష్, గుంజపడుగు సురేష్, నడిగొట్టు శ్రీనివాస్, నడిగొట్టు కిరణ్, సముద్రాల సాయి, తిప్పబత్తిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజన్లు సమాజ మార్గదర్శకులుఅడిషనల్ కలెక్టర్ టి.ఎస్. దివాకర్



జగిత్యాల జూలై 25 (ప్రజామంటలు)

సీనియర్ సిటీజన్స్ సమాజ మార్గదర్శకులని ,ప్రభుత్వం సంరక్షణ చట్టం లో ఇటీవల చేసిన సవరణలు వృద్ధులు ఉపయోగించు కోవాలన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలోని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ ను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి,సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ ముద్రించిన సీనియర్ సిటీజన్స్ చట్టం అవగాహన పుస్తకాలను అడిషనల్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.... వయోధికులను వేధింపులకు గురిచేసిన వారిపై చట్టపరంగా శిక్షార్హులన్నారు. జిల్లా సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో ఆర్డీవోలు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కారంలో రాష్ట్రంలోనే నెంబర్.వన్ గా జగిత్యాల జిల్లా నిలిచిందని తమ అసోసియేషన్ తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, గౌరవ సలహాదారు జీ.ఆర్. దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి. సతీష్ రాజ్, మానాల కిషన్, నాయకులు వెలముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, సత్యనారాయణ, అశోక్ రావు, మోహన్, జిల్లా, డివిజన్ల, మండలాల, పట్టణాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏములవాడ రాజన్న ఆలయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



వేములవాడ జూలై 25 (ప్రజామంటలు):

వేములవాడ రాజన్న ఆలయంలోని పలు విభాగాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ముఖ్యంగా ప్రసాదాల తయారీ విభాగంపై వారు దృష్టి సారించారు. భక్తుల కోసం లడ్డు తయారీలో వినియోగించే కాజు, కిస్మిస్, షుగర్, డ్రై ఫ్రూట్స్ తూకం వేయడంతో పాటు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించినట్టు తెలుస్తోంది. అలాగే పలు విభాగాల్లోని రికార్డులను కూడా విజిలెన్స్ అధికారులు తనిఖీ చేసారు., సాధారణ తనిఖీల్లో ఇది భాగమేనని ఆలయ అధికారులు అంటున్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుంది

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**



జగిత్యాల జూలై 25 (ప్రజామంటలు):

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. తారకరామ నగర్ బస్తీ దవాఖాన, గాంధీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు అందిస్తున్న వైద్య సేవలను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ యాస్మిన్ భాషా. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... మహిళల ఆరోగ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతీ మంగళవారం మహిళలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు మహిళా వైద్యులచే సేవలు అందించడం జరుగుతున్నదని , వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని మహిళలు అందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని అన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం కోసం ఆకు కూరలు, పప్పు దినుసులు, బెల్లం పట్టీలు వంటివి ప్రతిరోజూ తీసుకోవాలని అన్నారు. ప్రతీ మహిళా తప్పనిసరిగా రోజుకు 5 లీటర్ల శుద్ధమైన నీటినీ తాగాలని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండడం వలన కుటుంబంలోని ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉంటారని, తద్వారా కుటుంబానికి సంబంధించిన సేవలు మహిళలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినీ వేడి చేసి చల్లార్చి వడపోచిన నీటినీ తాగాలని అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మహిళలకు సూచించారు. ఆసుపత్రుల్లో నీటి నిల్వలు ఉండకుండా శుభ్రంగా ఉంచుతూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు ముఖ్యంగా మహిళలకు ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వైద్య సేవలతో పాటు మందులు అందించాలని అన్నారు. ఆసుపత్రులలో అవుట్ పేషెంట్ ల సంఖ్య పెంచడంతో పాటు, ఆరోగ్యంపై వారికి వివరించాలని వైద్యులకు సూచించారు.

## లయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి ముల్కనూర్ ఎస్సై సాయిబాబు




భీమదేవరపల్లి జూలై 25 (ప్రజామంటలు):

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు పేర్కొన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. ని క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ.... లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ప్రెసిడెంట్ ఉప్పుల ప్రవీణ్, సెక్రటరీ మోర కుమార్, రెండవ వైస్ ప్రెసిడెంట్ గుడికందుల కిషోర్, కోఆర్డినేటర్ ఉడత శ్రీనాథ్ లు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో ఆ రాష్ట్ర సిఎం దిష్టిబొమ్మ దగ్ధం




జనగామ జూలై 25 (ప్రజామంటలు):

జనగామ జిల్లా సీపీఐ అధ్వర్యంలో మణిపూర్ ఘటనకు నిరసనగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకున్న మణిపూర్ రాష్ట్రం రావణకాష్టం గా మారి శాంతి భద్రత క్షీణించాయని గత రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధాని మంత్రి మోడీ కూడా పట్టించుకోక పోవడం మత విద్వేషాలను రెచ్చగొడుతూ క్రిస్టియన్, ముస్లింలను మైదాన ప్రాంత ప్రజల మధ్య చిచ్చు పెట్టారని, ఆడవారిని బట్టలు విప్పి ఊరంతా తిప్పి వయసు రీత్యా వేరు చేసి వారిపై అత్యాచారం చేసిన ఘటన స్థలానికి మీడియాను కూడా వెళ్లనివ్వకుండ అజమాయిషీలో వుంచుకుని పట్టి ముట్టనట్లుగా రెండు నెలలు గడిచినా పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు శాసనసభలో శాసనమండలిలో నోరు మెదకుండా చూసినప్పుడు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని దర్యాప్తు చేస్తున్న పట్టించుకోని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని, ఈ ఘటనకు సంబంధించి బాధ్యులను శిక్షించాలని, ప్రధాని మోడీ కూడా బాధ్యత వహించాలని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతకింది అరుణ, యాడలక్ష్మి, సుదర్శన్, నాగరాజు, సిపిఐ నాయకులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి సోపరి సోమయ్య, మోతె శ్రీశైలం, చల్లోజు మల్లేశం, వెంకటాద్రి ఎల్లయ్య, చింతకింది అరుణ, ఆదిలక్ష్మి, జూకంటి నర్సింహులు, ఎం. సుదర్శన్, నాగరాజు, దొమ్మాటి పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులు కుటుంబంతో జీవించే హక్కును అమలు చేయాలి ఆసియా-గల్ఫ్ దేశాల సమావేశం



ఆసియా-గల్ఫ్ దేశాల సమావేశంలో మంద భీంరెడ్డి వలస కార్మికుల సామాజిక రక్షణ అనే అంశంపై మలేషియా రాజధాని కౌలాలంపూర్ లో జరుగుతున్న బహుళ దేశాల ప్రాంతీయ సమావేశంలో గల్ఫ్ వలస వ్యవహారాల నిపుణుడు మంద భీంరెడ్డి కి రియాక్టర్ (విషయంపై పరిజ్ఞానం కలిగి చర్చపై ప్రతిస్పందించే వ్యక్తి) గా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఒకనెల వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఉద్యోగ ఒప్పందాలలో ఉన్నప్పటికీ అమలు కావడం లేదు. గల్ఫ్ కార్మికులు స్వదేశంలో కుటుంబంతో జీవించే హక్కును కాపాడాలని ఆయన కోరారు. అంతర్జాతీయ వలస కార్మికులకు ఆన్ లైన్ ఓటింగ్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉన్నదని వచ్చే సంవత్సరం భారత్, ఇండోనేషియా, బాంగ్లాదేశ్ లలో జరిగే జాతీయ ఎన్నికలలో ప్రవాసుల ప్రభావం ఉంటుందని భీంరెడ్డి అన్నారు. ఫిలిప్పీన్ కేంద్రంగా పనిచేసే మైగ్రెంట్ ఫోరమ్ ఇన్ ఏసియా అనే సంస్థ నిర్వహించిన ఆగ్నేయ ఆసియా, దక్షిణ ఆసియా, గల్ఫ్ మధ్యప్రాచ్య దేశాల ప్రతినిధుల సమావేశాన్ని ఈనెల 24, 25 రెండు రోజులు పాటు జరిగింది. లెబనాన్ రాజధాని బీరుట్ లో ఉన్న అరబ్ దేశాల ఐఎల్ఓ (అంతర్జాతీయ కార్మిక సంఘం) ప్రాంతీయ కార్యాలయం సోషల్ ప్రొటెక్షన్ టెక్నికల్ ఆఫీసర్ డా. లియాబూ కాటర్ వలస కార్మికుల సామాజిక రక్షణ (సోషల్ ప్రొటెక్షన్), సామాజిక భద్రత (సోషల్ సెక్యూరిటీ), విశ్వవ్యాప్త సామాజిక రక్షణ అంతస్తులు (యూనివర్సల్ సోషల్ ప్రొటెక్షన్ ఫ్లోర్స్) అంటే ఏమిటి? ఎందుకు? అనే విషయంపై వివరణాత్మకంగా ప్రసంగించారు. డా. రేణు అధికారి (నేపాల్), ఫిష్ ఐపి (ఇంటర్నేషనల్ డొమెస్టిక్ వర్కర్స్ ఫెడరేషన్), విలియమ్స్ (ఫిలిప్పీన్స్) లు వివిధ దేశాలలో ఉన్న సామాజిక రక్షణ పథకాల గురించి వివరించారు.

## జనగామ మాతా శిశు ఆరోగ్యకేంద్రంలో ఒకే రోజు 31 మంది డెలివరీ 12 మగ, 19 ఆడ పిల్లలు



జనగామ జూలై 25 (ప్రజామంటలు):

జనగామ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఒకే రోజు 31 మంది డెలివరీ చేసి మరోసారి రికార్డుకు ఎక్కింది. 17 నార్మల్ 14 ఆపరేషన్లు, మొదటి కాన్పుకు వచ్చినవారు 8 మందికి నార్మల్ ఆరుగురికి ఆపరేషన్, అలాగే ఇంతకుముందు ఆపరేషన్ అయినవారు 8 మంది,12 మంది మగ పిల్లలు, 19 మంది ఆడపిల్లలు పుట్టారు. తల్లిబిడ్డలు అందరు కూడా ఆరోగ్యంగా ఉన్నారు. డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీ సూర్య, డాక్టర్ స్రవంతి,సిస్టర్ సంగీత, సిస్టర్ విజయ రాణి, సిస్టర్ సెలెస్టినాను గౌరవ జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అభినందించారు. ప్రభుత్వ వైద్యులు చేస్తున్న సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డిరెడ్డి యాదగిరి రెడ్డి కోరారు. “ప్రైవేటు వైద్యం వద్దు, గవర్నమెంట్ వైద్యం ముద్దు” గర్భిణీలు అందరూ కూడా ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకొని తేలిక ప్రసవానికి సహకరించాలని సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు కోరారు.

# కాంగ్రెస్‌కు అంతర్గ శత్రువుల ముప్పు..!

కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహిం చదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుం టారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్‌ఓ కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. కర్నాటక ఫలితాల తరవాత సడన్‌గా రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆశావహ దృక్పథం కనిపించింది. ఇంకేముంది అంతా తామే ముఖ్యమంత్రి అన్న ధీమాలో ఉన్నారు. గెలిచిపోయాం..అధికారం వచ్చేసిందన్న పగటికలలు కంటున్నారు. బిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనేం దుకు రకరకాల విన్యాసాలు జరుగుతున్న వేళ దానిని సమర్థిస్తూ పోవాల్సిన క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఉదాహరణకు సీతక్కను అవసరమైతే సిఎం చేస్తామన్న రేవంత్ ప్రకటనతో మిగతా వారంతా నొచ్చు కున్నారు. ఎందుకంటే మేం సిఎం అవుదామనుకుంటుంటే మధ్యలో సీతక్క ఏంటన్న ప్రశ్న అందరిలోనూ వచ్చింది. అందుకే రేవంత్ నిర్ణయంతో పనిలేదన్న సంకేతాలు ఇచ్చేశారు.

గిరిజన మహిళ అయిన సీతక్కను ముందు పెట్టడం ద్వారా కాంగ్రెస్‌కు లబ్ది చేకూర్చాలన్న సంకల్పం రేవంత్‌లో ఉండివుంటుంది. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్ని స్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత అధ్యక్ష స్థానాన్ని సవాల్ చేస్తున్న వారంతా కూటమి కట్టి వలసవాదులు అంటూ కొత్తవాదన తెచ్చి పార్టీ పరువును పణంగా పెట్టి పోరాడుతున్నారు.

పార్టీలో చేరిన వారిని పనిచేయకుండా చేయడం వారి నైజం. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చింది. ఇదే విషయాన్ని రాహుల్ కూడా నేతలకు స్పష్టం చేశారు. కలసి పనిచేయాలని హితవు పలికారు.

పరస్పరం సవాళ్లు విసరుతున్న నేతలతో సంప్రదించారు. వారిని దారికి తెచ్చే ప్రయత్నం చేశారు కలసి సాగాలని హితవు చెప్పారు. అధికారంలోకి రావాలంటే కలసికట్టుగా ఉండాలని అన్నారు.. రాజకీయ పదవుల కోసం ప్రతిసవాళ్లు విసురుకుంటున్న ఈ నేతలు వలసవాదులు అంటూ రేవంత్ వర్గాన్ని ఎండగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మరో ఐదు నెల్లో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ తన జోరును పెంచి తెలంగాణలో అధికార బిఆర్‌ఎస్ కు సవాళ్లమీద సవాళ్లు విసురుతోంది. ముందే ఎన్నికల వేడిని ఎక్కించే ప్రయత్నాల్లో కాంగ్రెస్ నేతలు ఉండాల్సిఉండగా అందుకు భిన్నంగా వ్యవహరించడం ప్రజల్లో ఆగ్రహం తెప్పిస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అంతర్గత విభేదాలు బయట పడ్డాయి. వీటిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో బిఆర్‌ఎస్, బిజెపిలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయినా వారిలో చలనం లేదు. అన్ని వర్గాలను కలుపుకుని పోయే ప్రయత్నాల్లో ప్రస్తుత నేతలు ఉన్నా వారిని టార్గెట్ చేస్తున్న తీరు ప్రజలకు కూడా ఏవగింపు కలిగిస్తోంది. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కలుపుకుని కేంద్రంలో కలిసి పనిచేసేలా సార్వత్రిక ఎన్నికలకు జాతీయ నాయకత్వం ప్రణాళికలు సిద్దం చేస్తున్న తరుణంలో తెలంగాణ కాంగ్రెస్‌లో కీచులాటలు పార్టీకి తలనొప్పిగానే భావించాలి.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## రైతు కళాభిరుచి.....




ఒక రైతు తన మామిడి తోటలో పనిచేసుకుంటున్నాడు. ఇంతలో కొం దరు పులి వేషం వేసిన కళాకారులు మరొక గ్రామం పోతూ ఎండ వేడిమికి తాళజాలక అతని తోటలోని మామిడి చెట్ల నీడ క్రింద నిలుచున్నారు. ఆ రైతు వారిని చూసి తోట లోపలికి రమ్మని ఆహ్వానించి కూర్చోమన్నాడు. ముందు గా వారి దాహాన్ని తీర్చాడు. కొద్దిసేపు వారు విశ్రాంతి తీసుకున్న తర్వాత అతడు మామిడి చెట్లను ఎక్కి తీయనైన మామిడి పండ్లను తెంపి వారికి ఇచ్చి వారి ఆకలిని తీర్చాడు. తర్వాత వారి పులి ఆట తనకు ఇష్టమని వారిని ఆ ఆటను ప్రదర్శించ మన్నాడు. వారు పులి ఆటను ప్రదర్శిం చారు. రైతు సంతోషించి తన కొరకు తెచ్చుకున్న రెండు కొత్త తెల్లని పట్టు పంచెలను వారి భుజాన కప్పి ఈ ఎండ నుండి అవి మిమ్మల్ని కాపాడతాయని అన్నాడు . వారు రైతు ఆతిథ్యానికి వారు ఎంతోసంతోషించి తర్వాత వారి గ్రామా నికి వెళ్లి అందరికీ ఈ విషయాన్ని చెప్పారు. ఈ సంగతి తెలుసుకున్న గ్రామ పెద్ద ఆ రైతును పిలిపించి "నీవు ఆ కళాకారులను జరిపిన సత్కారం మరువలేనిది . కళలంటే నీకు ఎంత అభిమానమో మాకు తెలిసింది. ఆ పులి వేషం వేసిన కళాకారులు గ్రామస్తులందరితో నీవు జరిపిన సత్కారం గురించి చెప్పారు . వారిని రమ్మని నీవు గౌరవించడమే కాకుండా వారి దాహాన్ని, ఆకలిని తీర్చి వారిని పట్టు వస్త్రాలతో సత్కరించావని మాకు తెలిసింది. నీ కళాభిరుచిని వారు కీర్తిస్తున్నారు "అని అన్నాడు.

అప్పుడు అది విన్న రైతు "అయ్యో ! నేను చేసింది ఏమీ లేదు. నా స్థానంలో ఎవరున్నా అలాగే చేస్తారు. ఇందులో నా గొప్ప తనం ఏమీ లేదు. వారు ఆ కళను పోషిస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఒక్క నాకే కాదు. వారు ఎంతో మంది పిల్లలకు, పెద్దలకు తమ ఆటతో ఆనందాన్ని కలిగిస్తున్నారు. వారి ఆటను నా తోటలో చూసిన నేను ఎంతో అదృష్ట వంతుడిని" అని అన్నాడు .

అప్పుడు ఆ గ్రామ పెద్ద " నీవు నీ గొప్పతనాన్ని చెప్పుకోవని మాకు కూడా తెలుసు. వారిని లోపలికి పిలిచి కూర్చుండబెట్టడం, పండ్లు ఇచ్చి , పట్టు పంచెలను కప్పి పంపించడం ఆ సత్కారంలో భాగమే! నీవు అందరికీ ఆదర్శం. అందుకే కళల పట్ల నీకున్న అభిమానానికి నిన్ను అభినందిస్తు న్నాము. నీ వలెనే మేము కూడా ఆ పులి వేషం వేసిన కళాకారులను సత్కరించదలిచాము "అని చెప్పి ఆ కళాకారులను అందరి ముందు ఘనంగా సత్కరించాడు. అప్పుడే అక్కడికి వచ్చిన ప్రజలు గట్టిగా కరతాళ ధ్వనులు చేశారు . ఆ కళాకారులు ఎంతో సంతోషించారు. ఆ రైతును ఆదర్శంగా తీసుకొని మరికొందరు కూడా ఆ పులి వేషం వేసిన కళాకారులను ఘనంగా సత్కరించారు. అందుకే పిల్లలూ! కళలను ఆదరించాలి. కళాకారులను సత్కరించాలి.

రచన: సంగనభట్ల చిన్న
రామకిష్టయ్య,
ధర్మపురి, 9908554535

## చారిత్రక అనుభూతినిచ్చే గుహలు..



మన దేశంలోని ప్రకృతి అందం విషయానికి వస్తే, మంచుతో కప్పబడిన పర్వతాల నుండి స్మారక చిహ్నాలు చారిత్రక నిర్మాణాల దృశ్యాల వరకు నెలవైన నేలగా పేరుగాంచింది. ఇది కాకుండా, భారతదేశ సంస్కృతి, నాగరికత కూడా దేశవిదేశీ పర్యాటకులను ఆకర్షిస్తుంది. భారతదేశంలో అందమైన పర్వతాలు.. జలపాతాలు మాత్రమే కాకుండా, చాలా పురాతనమైన గుహలు కూడా ఉన్నాయి. ఈ గుహలను చూడటం జీవితంలో మర్చిపోలేని ఆనందాన్ని కలిగిస్తుంది. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని కొన్ని అత్యుత్తమ చారిత్రక గుహలను గురించి తెలుసుకోవాలి. భారతదేశంలోని పురాతన గుహల గురించి మాట్లాడుకుంటే, ఎక్కువమంది అజంతా మరియు ఎల్లోరా గుహలు లేదా ముంబైలో ప్రఖ్యాతగాంచిన ఎలిఫెంటా గుహల గురించి మాత్రమే మాట్లాడతారు. అయితే, భారతదేశంలో ఒడిశా నుండి మధ్యప్రదేశ్ వరకు అనేక చారిత్రాత్మకంగా అందమైన గుహలు ఉన్నాయి.

### గోరా జీవిత సర్వస్వం

# హేతు వాదానికే అంకితం

## జూలై 26... నాస్తిక వాది గోపరాజు వర్ధంతి



హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించ కుండా దానికి కారణాలను అన్వేషిం చడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతువు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూ లం అనే మూలసూత్రాలతో హేతువా దం ఆవిర్భవించింది. గోరా' గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతువాదం రెండు భిన్న ధ్రువాలు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులం దరూ ఒకటే అన్న భావం పెరగాల ంటే , అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే.

గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉ న్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నతకుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళాశాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైళ్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు. వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేంద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశస్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రేస్ ఆర్గనైజర్‌గా అలహాబాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుని గానేకాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ డానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు. గాంధీతో నాస్తికత్వంపై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివాహాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు.

ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందిర్భోచితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం. కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు అస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి.

గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు. ప్రముఖ కవి, దళిత కులానికి చెందిన గుర్రం జాషువా కూతురైన హేమలతను, తన కుమారుడైన లవణంకు వివాహం జరిపించిన ఆదర్శవాది గోరా. చెప్పింది చేసి చూపించిన మహనీయుడు ఆయన. 1970 లో బోస్టన్ లోనూ,1974లో హాలండ్ లోని అంష్టర్డాంలో జరిగిన అంతర్జాతీయ హ్యూమనిష్టు మహాసభలలో గోరా పాల్గొన్నారు. తెలుగులో ఒక వార పత్రిక 'సంఘం' ను స్థాపించి, దాని ద్వారా తన ఆశయాలను, లక్ష్యాలను ప్రజలలో విశేషంగా ప్రచారం చేశారు. గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, నాస్తిక ఉద్యమ నాయకుడు, హేతువాది అయిన గోరా, 26 -07 -1975 న విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ మరణించారు. గోరా శతజయంతి సందర్భంగా 2002 లో భారత ప్రభుత్వం, తపాలా బిళ్ళను విడుదల చేసింది. నాస్తికత్వం (దేవుడు లేడు), దేవుని పుట్టు పూర్వోత్తరాలు, జీవితం నేర్పిన పాఠాలు, నేను నాస్తికుడిని, సృష్టి రహస్యం, సంఘ దృష్టి, ఆర్థిక సమానత్వం, నాస్తికత్వం - ప్రశ్నోత్తరాలు, నాస్తికత్వం - ఆవశ్యకత తదితర రచనలు చేశారు. ఆయన కోడలైన శ్రీమతి హేమలతా లవణం తన తండ్రి జాషువా రచనలను వెలుగులోకి తెస్తూ, మామగారైన గోరా స్థాపించిన 'నాస్తిక కేంద్రాన్ని' కూడా సమర్థవంతంగా నడిపారు. ఆమె కూడా 19 -03 -2008 న నాస్తికకేంద్రం, విజయవాడలోనే మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## జిల్లాలో విస్తృతంగా పర్యటించిన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



జనగామ జూలై 25 (ప్రజామంటలు)

జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. లింగాల గణపురం మండలం, నవాబుపేట గ్రామంలో జరుగుతున్న ప్లాంటేషన్ ను పరిశీలించారు. నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామం, జనగామ పట్టణంలో సంపద వనాలను పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన నిబంధనల ప్రకారం లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మకూరు లో అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారం గురించి కేంద్రం సూపర్వైజర్ ను సిబ్బందిని అడిగి తెలుసుకుని అందిస్తున్న గ్రుడ్లు, వివిధ సామాగ్రిని ఆయన పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రజిత, లింగల ఘనపూర్, నర్మెంట, ఎంపీడీవోలు సురేందర్, కాజా మోహినిద్దీన్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదం జగిత్యాల జిల్లా ధర్మపురి న్యాయవాది మృతి

ధర్మపురి జూలై 25 (ప్రజామంటలు)

కరీంనగర్ - రాయపట్నం ప్రధాన రహదారిపై ధర్మారం మం. బంజేరుపల్లి వద్ద రోడ్డు ప్రమాదం.



టాటా ఏస్ వాహనంను ఢీకొట్టిన కారు. ఈ ఘటనలో ధర్మపురికి చెందిన న్యాయవాది సత్యనారాయణ మృతి చెందారు. ధర్మారం నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న టాటా ఏస్ వ్యాన్ ను కరీంనగర్ నుండి వస్తున్న లాయర్ కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో సత్యనారాయణకు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు.

## రైతు బీమా దరఖాస్తులు స్వీకరణ



హుస్నాబాద్ 25 జులై (ప్రజామంటలు)

హుస్నాబాద్ మండలము ఉమ్మపూర్ రైతు వేదికలో మంగళవారం రైతు బీమా దరఖాస్తులతో పాటు అలాగే వానకాలం పంట సాగు నమోదు చేయడం జరిగింది అని అగ్రికల్చర్ ఎఇఓ టి. ప్రణీత తెలిపారు. రైతు బీమాకు 05-08-2023 చివరి తేదీ కావున కొత్త పట్టాదారు పాసుబుక్కులు 18-06-2023 తేదీ లోపల రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవలెనని ఈ సందర్భంగా రైతులకు తెలియజేయడం జరిగింది.

## మణిపూర్ ఘటనపై సిపిఐ నిరసన



హుస్నాబాద్ 25 జూలై (ప్రజామంటలు)

మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ నుండి మల్లెచెట్టు చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో బారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,హత్య ఘటనలకు కారకులైన వారిని గుర్తించి వెంటనే శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ లో మాజి ఎంపి వి. హనుమంతరావు ముఖ్య అతిథిగా నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి.సి. ఐక్యవేదిక సమావేశంలో పాల్గొన్న మాజిమంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్)

## తారకరామ నగర్ బస్తీ దవాఖాన, గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలను పరిశీలించిన కలెక్టర్





జగిత్యాల జూలై 25 (ప్రజామంటలు)

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. మంగళవారం తారక రామ బస్తీ దవాఖాన, గాంధీనగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... మహిళల ఆరోగ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతీ మంగళవారం మహిళలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు మహిళా వైద్యులచే సేవలు అందించడం జరుగుతున్నదని, వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని మహిళలు అందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని అన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం కోసం ఆకు కూరలు, పప్పు దినుసులు, బెల్లం పట్టీలు వంటివి ప్రతిరోజూ తీసుకోవాలని అన్నారు. ప్రతీ మహిళా తప్పనిసరిగా రోజుకు 5 లీటర్ల శుద్ధమైన నీటినీ తాగాలని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండడం వలన కుటుంబంలోని ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉంటారని, తద్వారా కుటుంబానికి సంబంధించిన సేవలు మహిళలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినీ వేడి చేసి చల్లార్చి వడపోచిన నీటినీ తాగాలని అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మహిళలకు సూచించారు. ఆసుపత్రుల్లో నీటి నిల్వలు ఉండకుండా శుభ్రంగా ఉంచుతూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు ముఖ్యంగా మహిళలకు ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వైద్య సేవలతో పాటు మందులు అందించాలని అన్నారు. ఆసుపత్రులలో అవుట్ పేషెంట్ ల సంఖ్య పెంచడంతో పాటు, ఆరోగ్యంపై వారికి వివరించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, డిప్యుటి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, పిఓఎం సిహెచ్ డాక్టర్ జైపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ చైతన్య రాణి, జగిత్యాల గ్రామీణ మండల తహసీల్దార్ నవీన్, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ పోలీస్ కమిషనర్





వరంగల్ జూలై 25 (ప్రజామంటలు)

గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరంగల్ నగరంలోని లోతట్టు ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్ పోలీస్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వరంగల్ హంటర్ రోడ్ లోని ఎన్.టి. ఆర్. కాలనీ, సాయినగర్ కాలనీ, సంతోషమాత కాలనీ బృందావన్ లలో పూర్తిగా వరద నీరు రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారులతో కల్సి ట్రాక్టర్ లో ప్రయాణించి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు. కాలనీ ల్లో వరద నీరు చేరుకోవడంతో ఈ కాలనీల్లో నివాసం వుంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలింపు తీరు పై పోలీస్ కమిషనర్ వరంగల్ ఏసీపి బోనాల కిషన్, మట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకుడు గందె నవీన్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన పోలీసులు: హంటర్ రోడ్డులోని ఎన్.టి.ఆర్, కాలనీ, సాయినగర్ కాలనీ, సంతోషమాత కాలనీ బృందావన్ లలో పెద్ద స్థాయిలో వరద నీరు చేరుకోవడంతో పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మట్టేవాడ పోలీసులు వరంగల్ ఏ.సి.పి కిషన్, ఇన్స్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సంయుక్తంగా కల్సి లోతట్టులోని ప్రాంతాల్లోని ప్రజలను బోట్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## ఏకధాటిగా వదలని వాన పొంగి పొర్లుతున్న వాగులు, చెరువులు చిగురించిన అన్నదాతల ఆశలు పలు చోట్ల స్తంభించిన రాకపోకలు



వేలేరు జూలై 25 (ప్రజామంటలు)

రెండు రోజులుగా వేలేరు మండలంలోని 14 గ్రామాల పరిధిలో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు,కుంటలు అలుగు పారుతుండగా జలకళను సంతరించుకున్నాయి.పలు గ్రామాలలో పత్తి,వరి పంటలు నీట మునిగాయి.భారీగా వర్షాలు కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. వేలేరు చెరువులోకి ప్రవేశించే ఎల్లమ్మవాగు,మద్దెలవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎల్లమ్మవాగు జోరుగా ప్రవహిస్తుండడంతో ఎల్లమ్మ వాగు వద్ద నూతనంగా కల్వర్టు నిర్మాణం వున్నందున తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కోతకు గురవడంతో కొత్తకొండ, వేలేరు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.వేలేరు నుండి కొత్తకొండ మీదుగా భీమదేవరపల్లి మండల గ్రామాలకు వెళ్లాల్సిన వారు ఎర్రబెల్లి గ్రామం నుండి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వేలేరుకు రావాలంటే చాలా దూరం తిరిగి ప్రయాణం చేసి రావాల్సి వస్తుంది అని కల్వర్టు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలనే ఇలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడి రహదారుల పైకి నీరు చేరడంతో మండలంలోని చాలా గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ఇండ్లు కూలిపోవడంతో ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాలతో వానకాలం సీజన్‌పై అన్నదాతల్లో ఆశలు చిగురించాయి. చెరువులు పూర్తిస్థాయిలో నిండుతుండడంతో చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. మత్స్యకారులు సైతం చెరువులలో, కుంటలలో భారీగా నీరు చేరడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. మరో మూడు రోజులు జోరుగా వానలు కురిసే అవకాశం ఉందని ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల రెడ్ అలెర్ట్ కూడా ప్రకటించి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు.

## కళ్ళు ఉండి చూడలేని కబోది మాట నిలబెట్టుకోలేని అసమర్థ ఎం.పి. అరవింద్ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల జులై 25 (ప్రజామంటలు)

జగిత్యాలలో జరిగిన బీజేపీ ధర్నా కార్యక్రమంలో ఎంపి అరవింద్ మాట్లాడిన మాటల పై జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ పేద వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన వాగ్దానాన్ని కోసం జగిత్యాల పట్టణంలో అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత అక్క సహకారం తో జగిత్యాల పట్టణంలోని పేద ప్రజలకు 4250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసుకొని నిర్మాణం పూర్తి చేసుకొని మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కృషి చేయడం జరుగుతుందన్నారు .పూర్తి స్థాయి లో అన్ని సదుపాయాలు కల్పించి పేదలకు అందచేయుటకు కృషి చేస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో కూడా పేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే కల్వకు%శీ%ట్ల విద్యా సాగర్ రావుది. నిజాం బాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల కు గానీ కోరుట్ల నియోజకవర్గనికి నీవు చేసింది ఏమీ లేదు. ఆనాడు పసుపు బోర్డ్ తీసుకువస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చి ప్రజలకు అబద్ధం చెప్పి గెలిచిన అసమర్థ ఎం.పి. వి నీవు. పసుపు రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలన్నారు. జగిత్యాల ప్రాంతం లో ఎంత అభివృద్ధి చెందిందో కండ్లు ఉండి చూడని కబోదివి నీవు. కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేపించుకో అని అన్నారు. కవితక్క పై లిక్కర్ స్కాం పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు. కడిగినా ముత్యం కవితక్క మీరు ఎన్ని కుట్రలు పన్నినా కెసీఆర్ ని కానీ కవితక్క ను గానీ ఏమి చేయలేరు. సీఎం కెసిఆర్ గురించి గానీ, కవితక్క గురించి గానీ అభివృధి పై మాట్లాడే కనీస అర్హత లేని వ్యక్తి ఎంపి అరవింద్. కవితక్క ఎంపిగా ఉన్న సమయంలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్సీ కవితక్కది అన్నారు.

## ప్రధాన రహదారి 60 ఫీట్ల రోడ్డు సి.సి. రోడ్డు గుంతల మయంగా మారింది



జనగామ జూలై 25 (ప్రజామంటలు)

జనగామ పట్టణంలోని 4వ వార్డు సెంట్ మేరీస్, సెంటు మరియా స్కూలు గల ప్రధాన రహదారి 60 ఫీట్ల రోడ్డు సిసి రోడ్డుతో ఉన్నప్పటికీ గుంతల మయంగా అయింది. దారి నుండి వెళ్లే వాహన చోదకులు స్కూల్ బస్సులు వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉంది. చిన్నపిల్లలు ఎక్కువగా నడిచే దారిలో సీసీ రోడ్డు వేసినప్పటికీ సరైన ప్రమాణాలు పాటించక గుంతలుగా ఏర్పడి వెళ్లే ప్రయాణికులు గుంతల్లో పడిపోతున్నారు. జనగామ పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టాం అని చెబుతున్న మున్సిపల్ అధికారులు సరైన ప్రమాణాలు పాటించక ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శ ఉంది. ఈ 60 ఫీట్ల రోడ్డుని తగిన మరమ్మత్తులు చేసి డ్రైనేజీ వ్యవస్థని పటిష్టం చేసి చిన్నచిన్న వర్షాలకి రోడ్డు గుంతల మయం కాకుండా డ్రైనేజీ నీరు బయటకు రాకుండా తాత్కాలిక చర్యలు కాకుండా సరైన ప్రమాణాలతో డ్రైనేజీ కాలువని పూర్తి స్థాయిలో నిర్మించాలని, అన్ని రకాలుగా చర్య తీసుకోవాలని స్థానిక ప్రజానీకానికి ఇక మీదట ఇబ్బందులు కలగకుండా చూడాలని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అక్కడ ఉన్న కాలనీవాసులతో చర్చించారు. కాలనీవాసులు పడే ఇబ్బందులను తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఓరుగంటి నాగభూషణం, మాశెట్టి నరేష్, శివకుమార్, దర్గయ్య, వివిధ వ్యాపారులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండల వీఆర్ఏల జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రుల, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం




సారంగాపూర్ జూలై 25 (ప్రజామంటలు)

వీఆర్ఏల కు ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా వయోపరిమితి నిండిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు సైతం ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల వలె అన్ని రకాల సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో విడుదల చేసిన సందర్భంగా మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలో సారంగాపూర్ మండల విఆర్ఏ ల జేఏసీ చైర్మన్ పంగ రాజేశం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వీఆర్ఏలు ఎండి. ఇబ్రహీం, ఆర్. వెంకటేష్, జి. సౌజన్య, కె. రాజేశం, పీ. నరసయ్య, ఎండబెట్ల. రాజరత్నం, టి. వజ్ర, ఎన్. నరసయ్య తదితరులున్నారు.

## కరీంనగర్ జిల్లాలో పిడుగు పాటుకు ఇల్లు ధ్వంసం



గన్నేరువరం జూలై 25 (ప్రజామంటలు):

గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన కొత్త స్వప్న- శ్రీనివాస్ ఇంటిపై భారీ వర్షంతో పాటు పిడుగు పడి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఒక్కసారిగా భారీ శబ్దంతో రావడంతో కాలనీ వాసులు ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యులు ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు. ఇంట్లో వంట సామగ్రి పూర్తిగా ధ్వంసమైంది. ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంలో ఇల్లుతో పాటు సమాను అంతా ధ్వంసమైందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.



జనగామ జిల్లా పెంబర్తి ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించి డిఇఒ కు కృతజ్ఞతలు తెలిపి సిద్ధెంకి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎన్.ఎస్.యు.ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్. పాల్గొన్న నాయకులు శిరీష-అరవింద్ రెడ్డి, హరి, ప్రేమ్.

## జనగామ జిల్లాలో కుండపోత వర్షం




**జనగామ జూలై 25 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షం కురవడంతో చెట్లు నేల కూలి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మరోవంక భారీ వర్షం కారణంగా వాహనాల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు జనగామ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. హనుమకొండబిహైదరాబాద్ జాతీయ రహదారిపై భారీవర్షం కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఉదయం కాస్త ఉపశమనం పొందామనుకునే లోపే.. సాయంత్రానికి భారీ వర్షం ఒక్కసారిగా దంచికొట్టింది. ఫలితంగా రెండు గంటల్లోనే జనగామ పట్టణం మొత్తం జలమయం అవ్వడంతో స్కూల్ నుండి ఇంటికి వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురి అయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. విద్యాశాఖ స్పందించి పాఠశాల విద్యార్థులకు సెలవులపై మరోసారి ఆలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వరద ఉధృతిని సందర్శించిన తహసీల్దార్, సి.ఐ, ఎస్.ఐ, సర్పంచ్



**తరిగొప్పుల జూలై 25 (ప్రజామంటలు):**
తరిగొప్పుల మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన అండర్ కల్వర్టు దగ్గర వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ఆ ప్రదేశాన్ని తహసీల్దార్ హరి ప్రసాద్, సిఐ నాగబాబు, ఎస్సై డి నరేష్, సర్పంచ్ ప్రభుదాస్ తో కలిసి సందర్శించారు. రోడ్లు తెగుతుండటం కారణంగా తరిగొప్పుల నుండి జనగామ కు వేల్లేదారులను మూసివేయడం జరిగింది.

## విద్యుత్ షాక్ తో పాడి బర్రె మృతి



**హుస్నాబాద్ 25 జూలై (ప్రజామంటలు):**
హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన పేద రైతు జొన్నలగడ్డల రాజు సంబంధించిన 60 వేల పాడి బర్రె మంగళవారం ఉదయం ట్రాన్స్ ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్ తో మృతి చెందిందని నిరుపేద రైతైన జొన్నలగడ్డల రాజు కుటుంబాన్ని జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్ కు దివ్యాంగుల కృతజ్ఞతలు



**హైదరాబాద్ జూలై 25 (ప్రజామంటలు)**
రాష్ట్ర సంక్షేమ, దివ్యంగుల శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ ను హైదరాబాద్ లోని మంత్రుల నివాస ప్రాంగాణంలో మంగళవారం పలువురు దివ్యంగులు కలిశారు. ప్రభుత్వం తమకు ఇస్తున్న పెన్షన్ నాలుగు వేలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగాల్లో, విద్యా సంస్థలోనూ దివ్యాంగులకు సముచిత ప్రాధాన్యత, రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నూతనంగా ఆమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. తమ నియోజకవర్గం ఎమ్మెల్యేను. జిల్లా మంత్రిని సంప్రదించుకొని తమకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయించు కోవాలని సూచించారు.



**నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత నివాసంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, డాక్టర్ సంజయ్ కుమార్ ల సమావేశం. జగిత్యాల జిల్లాలో పలు అభివృద్ధి పనులు, స్థానిక అంశాలపై జరిగిన చర్చ.**

# మున్సిపల్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





మున్సిపల్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్, (స్థానిక సంస్థలు) దివాకర్ టి.యస్ ఐ.ఎ.యస్. జగిత్యాల మున్సిపాలిటి పై సమీక్ష సమావేశములో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ మొదటిసారి మున్సిపల్ కార్యాలయమునకు విచ్చేసిన అదనపు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. అదనపు కలెక్టర్ మున్సిపల్ అభివృద్ధి పనులు, రెవెన్యూ కలెక్షన్స్, మిషన్ భగీరథ, హరితహారం, పట్టణ ప్రణాళిక మరియు ఇతర విభాగములపై సమీక్ష చేసారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్ లో ఉన్న పనులపై కూడా చర్యలు తీసుకొని పూర్తి చేయాలనీ మరియు ప్రభుత్వ ప్రత్యేక నిధులతో చేపడుతున్న టి.యు.యఫ్.ఐ.డి.సి, వైకుంఠదామలు, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులపై సమీక్ష చేసి ప్రగతి నివేదిక సమర్పించుటకు ఆదేశించారు. హరితహారంలో భాగముగా నాటిన మొక్కలను సంరక్షించాలని, ప్రస్తుత సంవత్సర యాక్షన్ ప్లాన్ ప్రకారము మొక్కలు నాటాలని మరియు నర్సరీలు సంరంక్షించాలని గ్రీన్ బడ్జెట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ కార్యక్రమము విజయవంతం చేయాలనీ ఆదేశించినారు. పట్టణ ప్రణాళిక విభాగములో సకాలములో భవన నిర్మాణ అనుమతులు జారీ చేయాలనీ మరియు నాల కన్వర్షన్ అవుచున్న వాటిని గుర్తించి లే అవుట్ అనుమతులు తీసుకొనుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు భవిషత్ అవసరాల మేర పనులు చేపట్టాలని, మిషన్ భగీరథ పనులు చేపట్టిన వద్ద రిస్టోరేషన్ పూర్తి స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించినారు. పట్టణములో రెవెన్యూ రిసోర్స్ పెంచాలని, పన్నులు సకాలములో వసూలు చేయాలని ఆదేశించారు. పట్టణములో పారిశుద్యమును మెరుగు పరచాలని ఆదేశించారు. అధికారులు అందరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు. ఈ సమావేశములో మున్సిపల్ కమిషనర్ బి. నరేష్, డి.ఈ. రాజేశ్వర్, రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్ జే.ఎ.ఓ. గణేష్, టి.పి.ఓ. శ్రీనివాస్, ఏ.ఈ. లు శరణ్ తేజ, అనిల్ మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# హరీష్ రావుకు అందత్వం ఎప్పుడు వచ్చింది?

### - నీవు పుట్టకముందే త్యాగాల కమ్యూనిస్టులు ఉన్నారన్నది మర్చిపోకు

### మాజీ ఎమ్మెల్యే, సీపీఐ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సి.హెచ్. రాజారెడ్డి



**జనగామ జూలై 25 (ప్రజామంటలు):**
సిద్దిపేటలో ఆశా, అంగన్ వాడి కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్ రావు మాట్లాడిన మాటలు వింటుంటే ఆయనకు అంధత్వం ఎప్పుడు వచ్చిందా అనే అనుమానం కలుగుతుందని సిపిఐ స్టేట్ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే సి.హెచ్ రాజారెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అన్నారు. హరీష్ రావు వయసు చాలా చిన్నదని, ఆయన పుట్టకముందు నుండే కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు చేసిన త్యాగదనులు నేటికి లక్షలాది మంది ఉన్నారన్న సంగతి కండ్లు పెట్టుకొని చూస్తే కనబడుతుందని ఘాటుగా విమర్శించారు. అసలు అంగన్ వాడి ఆశా వర్కర్లను మభ్యపెట్టి ప్రలోభ పెట్టి వారిని వామపక్ష పార్టీల నుంచి మీ వైపుకు తిప్పుకున్నారన్నది మర్చిపోవద్దని హితవు పలికారు. అధికార దాహంతో అడ్డదారులు తొక్కి పైకొచ్చిన మీరు వాస్తవాలు చూడలేని కళ్లు లేని కబోదులుగా ప్రజలు మిమ్మల్ని ఏ విధంగా అర్థం చేసుకుంటారనే విషయాన్ని కూడా మర్చిపోయి మాట్లాడటం చాలా బాధాకరమని అన్నారు. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు లేకపోతే మీరు మీ పార్టీ ఎక్కడ ఉండేవారో ఆలోచించుకోవాలని, ఆనాడు కమ్యూనిస్టులు వీర యోధులు ఈరోజు లేకుంటే పోయారా? లక్షలాదిమంది కార్మిక నాయకులు, పీడిత ప్రజలు శ్రమజీవులు కమ్యూనిస్టుల వెంటే ఉంటారా అన్న సంగతి ఇప్పటికైనా జ్ఞానోదయం చేసుకొని తెలుసుకుంటే చాలా మంచిదని సలహా ఇచ్చారు. మీ పార్టీకి మీకు అధికార దాహం. కమ్యూనిస్టులకు శ్రామిక జన రాజ్యాధికారం కోసం త్యాగాలు చేయడవే లక్ష్యంగా పనిచేస్తున్నాయని అన్నారు.రాజకీయలను వ్యాపారంగా మార్చి డబ్బిచ్చి ఓట్లు కొనే నీచ సంస్కృతిని ప్రవేశపెట్టింది మీ వంటి పెట్టుబడిదారు పార్టీలే. ఇంత మాట్లాడిన మీకు నీతి నిజాయితీ గనుక ఉంటే దమ్ముంటే దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టాలని, కమ్యూనిస్టులు దేశంలోని అన్ని చట్ట సభల్లో స్థానాలు గెలవకపోతే అప్పుడు మాట్లాడండి. మీరు ఎన్నికల్లో డబ్బిచ్చి ఓట్లను కొనకపోతే కమ్యూనిస్టుల గెలుపుని ఎవ్వరూ ఆపలేరన్నది నగ్నసత్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న హరీష్ రావు ఇప్పటికైనా ఆలోచించి త్యాగాల కమ్యూనిస్టులను కించపరచకుండా వారి త్యాగాలను గుర్తించి గౌరవిస్తే మీకు మంచిదని రాజారెడ్డి ప్రకటనలో హెచ్చరించారు.


# నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై పలువురు ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశం

- బీఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ మధుసూదన చారి నేతృత్వంలో
- విశ్వ బ్రాహ్మణ సామాజికవర్గ పెద్దలలో మర్యాద పూర్వక భేటీ
- బోధన్ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ తో సమావేశం
- సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో మర్యాద పూర్వకంగా ఎమ్మెల్సీ కవిత సమావేశం
- మంత్రి కేటీఆర్ నిజామాబాద్ పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు షకీల్, గణేష్ తో సమీక్ష
- మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధు
- నిజామాబాద్ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కవిత కృషి



**హైదరాబాద్ జూలై 25 (ప్రజామంటలు)**
ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై పలువురు ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని తన నివాసంలో ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ మధుసూదన చారి నేతృత్వంలో విశ్వ బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన పెద్దలతో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. బోధన్ నియోజకవర్గంలోని మండలంలో పలు అభివృద్ధి పనులు, నిధుల మంజూరు వంటి అంశాలపై కవితతో ఎమ్మెల్యే షకీల్ చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, సాగునీటి కాలువల అభివృద్ధి పై ప్రభుత్వానికి అందించాల్సిన ప్రతిపాదనలపై మంతనాలు జరిపారు. సింగరేణి ప్రాంత నియోజకవర్గాల స్థానిక ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీ కవిత మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కవితను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.
నిజామాబాద్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రభుత్వం నుంచి సాయం కోరుతూ తెలంగాణ ఆటో డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రతినిధులు కవితని కలిసి వినతి పత్రం అందించారు. వారి వినతుల పట్ల కవిత సానుకూలంగా స్పందించారు.

## ఇంటర్నేషనల్ నేచరోపతి బుక్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్ జూలై 25 (ప్రజామంటలు):**
ఇంటర్నేషనల్ నేచరోపతి లైబ్రరీ (ఐఎన్ఎల్) 5వ వార్షికోత్సవ సమావేశం హన్మకొండ లోని ప్రకాశ్ రెడ్డి పేట, మిల్లినీయం బ్యాంక్ కాలనీలో ని కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఏపీ గాంధీ స్మారక్ నిధి, ట్రూత్ ల్యాబ్స్ ఛైర్మన్ డాక్టర్ గాంధీ పీ సీ ఖాజ, కాకతీయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంఘనాథ్, మాజీ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ రమేశ్ చాంద్ వర్మ, ఇంటర్నేషన్ యోగా ఎక్స్పర్ట్ డా.చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈసందర్బంగా ఇండెక్స్ టు ది ఇండియన్ నేచరోపతి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ను చీఫ్ గెస్ట్ శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో ప్రముఖ బుర్రకథ రచయిత, ఆర్టిస్ట్ డా.అంకతి వీరస్వామి, ఎమినెంట్ నేచరోపతి డా. సి.హెచ్. సుదర్శన్, డా. ఆర్.జె. ప్రసాద్ లు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



కంకిపాడు : మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాని, అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. మద్దూరు, కాసరనేనివారి పాలెం గ్రామాల్లో వర్షం కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటనలకే పరిమిత మైందన్నారు. కార్యక్రమంలో పోతాబత్తిన దుర్గాప్రసాద్, పీతా నాగేశ్వరరావు పాల్గొన్నారు

## విద్యార్థులకు సామాజిక బాధ్యత పెంచాలి



అనంతపురం : సాంకేతిక విద్యార్థులకు సామాజిక బాధ్యతనూ పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి సూచించారు.జెఎన్టియు విసి కాన్ఫరెన్స్ హాలులో సాంకేతిక విద్యార్థులు సమాజ అభ్యున్నతికి గ్రామాలకు వెళ్లి ఏవిధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలన్న అంశాలపై వర్చువల్ సమావేశాన్ని విసి రంగజనార్ధన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక బాధ్యత కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజ అభ్యున్నతిలో విద్యార్థుల పాత్ర ఎక్కువగా ఉంటుందన్నారు. సమాజం పట్ల వారి బాధ్యతను గుర్తెరిగి సమాజ సేవా ధక్పథం అలవరుచుకునేలా చేయవలసిన బాధ్యత ఆధ్యాపకులపై ఉందన్నారు.ఉన్నత చదువుల చదవటమే కాకుండా సమాజ సేవ చేయటం తప్పనిసరి అన్నారు. ఈ భావ ప్రతి విద్యార్థిలోనూ కలగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విద్యార్థుల సమాజసేవ అంశం విజయవంతం కావాలంటే అందరం కలిసి విద్యార్థులకు తగిన విధంగా దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో రెక్టార్ ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, వి.సుమలత, ఈశ్వర రెడ్డి, కేశవరెడ్డి, సురేష్ బాబు పాల్గొన్నారు.

## పేదలకు చేయూతనిచ్చి జగనన్నకు అండగా నిలుద్దాం..



నార్పల : పేదలకు చేయూతనిచ్చి సిఎం జగనన్నకు చేయూతనిద్దామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మండల పరిధిలోని చామలూరు, నిలువురాయి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల ద్వారా పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ సిఎం జగన్ ప్రజలకు అండగా నిలిచారన్నారు. అంతేగాకుండా నవరత్నాలకు అనుబంధంగా ఎన్నో కొత్తవాటిని చేర్చుకుంటూ వెళుతున్నామన్నారు. అయితే దుష్టచతుష్టయం మాత్రం కక్షగట్టి జగన్‌పై అనేక విమర్శలు చేస్తున్నారన్నారు.

# మనిషి ఎదుగుదలలో పాఠశాల విద్య కీలకం



మనిషి ఎదుగుదలలో పాఠశాల విద్య కీలకమైనది. అందుకే దీనిని సాధారణ విద్యగా భావించి ప్రతి ఒక్కరూ పాఠశాల విద్యను అభ్యసించాలని, అనేక దేశాలు పాఠశాల విద్యను చట్టబద్ధం చేశాయి. 'అందరికీ విద్య'ను సార్వత్రికం చేశాయి. అయితే దురదృష్టవశా త్తు కరోనా మహమ్మారివల్ల అనేక రంగాలతోపాటు విద్యారంగం కూడా సంక్షోభానికి గురైంది. పాఠశాల విద్యలో ప్రధానంగా పిల్లల మౌలి క సామర్థ్యాలు అనగా చదువగలగడం, అర్థం చేసుకోవడం, సొంతంగా రాయగలగడం, చతుర్విధ ప్రక్రియలు చేయగలగడం వంటివి కనిష్ట స్థాయికి పడిపోవడం ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి సంక్షోభిత వాతావరణంలోనే ప్రారంభమైన 2021-22 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యాశాఖ 'అభ్యసన పునరుద్ధరణ' కన్నా పాఠశాలలు సక్రమంగా నడవడం, విద్యార్థులను బడులకు రప్పించడం, తమ పిల్లలను తల్లిదండ్రులు బడులకు పంపడం పట్ల నమ్మకం పెంపొందించడం మీద దృష్టిపెట్టింది. ఈ క్రమంలోనే 2022 జనవరిలో కరోనా మూడవసారి 'ఒమిక్రోన్' పేరుతో విరుచుకపడడం పరిస్థితిని మళ్ళీ మొదటికి తెచ్చింది. ఈ సమయంలోనే దార్శనికుడు, సందర్భోచిత, సమయానుకూల చర్యలు చేపట్టే ధీరోదాత్తుడు అయిన మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు 1 నుంచి 8వ తరగతి వరకు ప్రభు త్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించడం, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడం కోసం 'మన ఊరు-మన బడి'/'మన బస్తీ-మన బడి' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల ముఖచిత్రాన్ని మార్చి, పునర్వైభవ స్థితికి చేర్చడానికి శ్రీకారం చుట్టడం 'చీకట్లో దీపం'లాగా అనిపించింది. ఇందుకనుగుణంగా ద్వి భాష అనగా ఆంగ్ల, మాతృభాషతో కూడిన వాచకాల రూపకల్పన జరిగింది. విశ్వవిద్యాలయం సహకారంతో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణాసంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు 5 వారాల పాటు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. 2021 నవంబర్‌లో 'పిల్లల అభ్యసన స్థాయుల'గురించిన జాతీయ సర్వే, ప్రథం సంస్థ నిర్వహించిన సర్వేలు విద్యార్థుల అభ్యసనస్థాయులు అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని ప్రకటించడం గమనార్హం. కానీ 2022-23 విద్యాసంవత్సరం ముగిం పు రోజైలైన ఏప్రిల్ 22,24 తేదీల్లో వికారాబాదు, ఆసిఫాబాదు జిల్లాల్లో, పాఠశాలల సందర్శన అనంతరం కలిగిన అనుభూతుల నేపథ్యం లో గుండెలోతుల్లోంచి వచ్చిన అభిప్రాయాలను పంచుకోవాలని అనిపించింది. అడవిమధ్య, అందమైన ప్రకృతి మధ్యలో ఉన్న ఒక కుగ్రా మం 'సావర్‌ఖేడా'. అసిఫాబాదునుంచి 25 కి. మీ. దూరంలో 'ఖెరిమెరి'కి వెళ్ళే ప్రధాన రహదారి నుంచి 5కి.మీ. దూరంలో రోడ్డు సౌకర్యం కూ డా పూర్తిగాలేని గ్రామం అది. ఏప్రిల్ 24న ఆ గ్రామంలో కల్మషంలేని స్వచ్ఛమైన ప్రజల మ ధ్య చిన్నారుల ఆటపాటలు, చదువు సంధ్యల ప్రదర్శనకు 'సర్కారు బడి' వేదికగా నిలిచింది. 150 మంది విద్యార్థులతో కళకళలాడుతున్న సర్కారుబడి 'సావర్ ఖేడా' ప్రాథమిక పాఠశా ల. ఆ బడి ప్రధానోపాధ్యాయుడు 'కదెర్ల రంగయ్య'. ఆయన స్వతహాగా విధి నిర్వహణకు కం కణబద్ధుడు. 'రంగయ్య' సారుకు, 'తొలిమెట్టు' కార్యక్రమం 'వెదుకుతున్న తీగ' కళ్ళ ముందు కనిపించినట్టు ఒక స్పష్టమైన లక్ష్యంతో తన విద్యార్థులను తీర్చిదిద్దడానికి తోడ్పడ్డది. ఏప్రిల్ 24న పాఠశాల చివరిదినం. సావర్‌ఖేడా గ్రామంలో సాయంత్రం 5 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు 'తొలిమెట్టు' కార్యక్రమం ద్వారా 1-5వ తరగతుల విద్యార్థులు సా ధించిన ప్రగతిని ఆ గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ ఉన్నతాధి కారుల ముందు ప్రదర్శించడానికి 'పిల్లల ప్రగతి ప్రదర్శన'ను ఒక బహిరంగ కార్యక్రమంగా ని ర్వ హించారు. విద్యాశాఖ సంచాలకురాలు దే వసేన, జిల్లా కలెక్టర్ హేమంత్, అదనపు కలెక్ట రు చాహత్‌వాజ్‌పేయ్, జిల్లా విద్యాశాఖాధికా రి అశోక్, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధి సు రేశ్ ఘట్టమనేనితోపాటు నేనూ పాల్గొన్నాము. పిల్లలు ఆంగ్లంలో మాట్లాడడం, తెలుగులో రాసిన కవితలు చదువడం, పద్య పఠనం చేయడం, గణిత నాటక ప్రదర్శన, పిల్లల బాహ్య పఠన కార్యక్రమాలతో పాటు వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆశ్చర్యచకితులను చేయడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చోటుచేసుకున్న ఒక నిశ్శబ్ద విప్లవాన్ని కళ్ళకు కట్టినట్టుగా ఆవిష్కరింపచేసింది. గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ. సభ్యు లు, సర్పంచ్ ఇలా అందరూ కల్సి సుమారు రెండు లక్షల ఖర్చుతో సొంతంగా తమ బడికోసం, తమ పిల్లల ప్రదర్శన కోసం ఆ గ్రామం లో నడుం బిగించారంటే, కారణం 'ప్రభుత్వ పాఠశాలల్లో' రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితమని చెప్పక తప్పదు. 'రంగయ్య' మాస్టారు లాంటి వారి కృషి ఉన్నప్పటికీ, ఇలాం టి ఎంతో మంది ఉపాధ్యాయుల కృషిని, వారి అంకిత భావాన్ని సమాజానికి తెలియచేయ డం లో తొలిమెట్టు కార్యక్రమం ప్రధానమైన ది. తొలిమెట్టు' కార్యక్రమంలో పిల్లల ప్రగతి ప్రదర్శన ఒక ముఖ్యమైన అంశం. దీన్ని ప్రతి మాసంలో 3వ శనివారం రోజు 'పీటీఎం.' స మావేశాల్లో నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 24న వి ద్యా సంవత్సరం చివరి రోజున రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి 'పిల్లల ప్రగతి ప్రదర్శన' జరపాలని, వారికి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వాలని, రాబోయే సంవత్సరంలో పాఠశాలల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిం చి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తారో వివరించి ఒక అర్థవంతమైన వీడ్కోలు సమావేశం ద్వారా విద్యా సంవత్సరానికి ముగింపు నివ్వాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది. రాష్ట్ర వ్యాప్తం గా విద్యాశాఖాధికారులందరూ గ్రామాలకు/పాఠశాలలకు తరలివెళ్ళిన అద్భుతదృశ్యమిది. ఏప్రిల్ 22న వికారాబాదు జిల్లా 'గొట్టిముక్కల' గ్రామం పాఠశాల అనుభవం కూడా! ఆ రోజు జిల్లా విద్యాశాఖాధికారి రేణుకతోపాటు మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులతోపాటు రాష్ట్ర స్థాయి విషయ నిపుణుల బృం దం సహచరుడు వీరేశంతో కలిసి సమీక్షలో పాల్గొన్నాను. 'తొలిమెట్టు' కార్యక్రమంవల్ల పాఠశాలల్లో ఒక ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొన్నదని, ఉపాధ్యాయులు మంచి ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని తెలపడం విద్యాశాఖలో 'నాణ్యతా ఉద్యమం' చాప కింద నీరులా ప్రవహిస్తున్న తీరును బయటపెట్టింది. అందరూ కలిసి స్వచ్ఛందంగా పిల్లలు నేర్చుకున్న దానిని వేసవి సెలవుల్లో మరిచిపోకుండా చేయడానికి 'వేసవి పఠన శిబిరాల'ను నిర్వహించడానికి పూనుకొన్నారు. అందుకు ప్రణాళికలు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గు ణాత్మక విద్య గురించి క్షేత్రస్థాయిలోని ఉపాధ్యాయులు, అధికారులు సమష్టిగా, స్వచ్ఛందంగా ముందుకు రావడమనేది శుభపరిణామం, అభినందనీయం కూడా!. స్తబ్ధత, నైరాశ్యంతో ఉన్నవారిలో సైతం పునరుత్తేజాన్ని, ఉత్సాహాన్ని నిం పి వారిని పిల్లల చదువుల గురించి పునరం కితులయ్యేలా చేయడంలో 'తొలిమెట్టు' విజయవంతమైందని చెప్పవచ్చు. విద్యాశాఖలోని వారిని ఒక్కతాటి మీదకు తీసుకొని రావడానికి, శాయశక్తులా, పాజిటివ్ వైఖరితో పనిచేసేలా ప్రేరేపించడానికి, ఉద్యుక్తులయ్యేలా చేయడానికి 'తొలిమెట్టు' ఒక బాట వేసిందని చెప్పక తప్పదు.

# కామారెడ్డిలో రైతు భరోసా ర్యాలీ

కామారెడ్డి : అకాల వర్షాలతో రైతులు అల్లాడుతుంటే పట్టించుకునేవారే కరువయ్యారని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకట రమణారెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్ నుంచి స్టేషన్ రోడ్డు మీదుగా నిజాంసాగర్ రోడ్డు వరకు రైతులు, బీజేపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ ప్రాంతాన్ని డ్రాట్ ఏరియాగా ప్రకటించాలని అప్పుడే రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. అన్ని గ్రామాల్లో అకాల వర్షాలు, వడగండ్ల వానలతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులకు గురిచేయడం తగదని అన్నారు. కొందరు వ్యవసాయశాఖ అధికారులు నిబంధనలు పెడుతూ రైతులు ఆవేదనకు గురయ్యేలా చేస్తున్నారని వారి పద్ధతులు మార్చుకోవాలన్నారు. రైతులు కన్నీరు పెడితే ఏ రాజ్యానికి మంచిది కాదని అన్నారు. ప్రజాప్రతినిధులకు చెందిన వరి ధాన్యంను నష్టపరిహారం కింద పెట్టి నిజమైన రైతుకు నష్టం చేకూరిస్తే వదిలిపెట్టే సమస్యే లేదని అన్నారు. పూర్తిస్థాయిలో నష్టపోయిన రైతుకు ఎకరాకు 50వేలు, 75 శాతం నష్టపోయిన రైతుకు ఎకరాకు 25 వేలు, స్వల్పంగా నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.10 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చరిత్రలో ఎన్నడూ చూడని విపత్తు వచ్చి రైతులు అల్లాడుతుంటే బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలంటూ తిరుగుతున్నారని విమర్శించారు.



# పశు సంపద పెంపు.. ఆదాయానికి దన్ను..



ఉట్నూర్, : వ్యవసాయంపై ఆధారపడే గిరిజన రైతులకు మరింత ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా ఐ టీడీఏ ఆధ్వర్యంలో . ఫలితంగా వచ్చే ఆదాయంతో గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని యోచిస్తున్నది. ఇందుకోసం విజయ డెయిరీతో ఐటీడీఏ సంయుక్తంగా ముందుకు సాగుతున్నది. పశువుల పెంపకానికి అవసరమయ్యే దాణ, గడ్డి విత్తనాలు అందిస్తూ గిరిజన రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నది. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలోని 30 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికచేసింది. గిరిజన రైతులకు బ ర్రెలను అందించనున్నారు. ఒక్కో గ్రామానికి కనీసం 300 లీటర్ల సేకరణ లక్ష్యంతో ముందుకు సా గుతున్నారు. మొత్తానికి గిరిజన రైతులకు ఉపాధి దొరకడంతో పాటు ఏజెన్సీలో పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడనున్నది. ఏజెన్సీలో నీటి ప్రాజెక్టులు లేనందున వర్షంపై ఆధారపడి పంటలు పండించే రైతులకు ఇది వరంగా మారనున్నది. ఏజెన్సీ ఐటీడీఏ కేంద్రమైన ఉట్నూర్‌లో పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి స్థానిక కుమ్రంభీం ప్రాంగణంలో స్థలంతో పాటు నిధులు కేటాయించారు. పాల శీతలీకరణ కేంద్రం నిర్వహణ, ఉట్నూర్ చుట్టుపక్కల 20 గ్రామాల నుంచి కనీసం గ్రామానికి 300 లీటర్లను సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు పాల నాణ్యత ను తెలుసుకునేందుకు సుమారు రూ.8 లక్షలు వె చ్చించి 20 మిల్కో టెస్టర్లను కొనుగోలు చేసి పంపిణీ చేయనున్నారు. ఉట్నూర్ ఐటీడీఏ కేంద్రంలోని కుమ్రంభీం ప్రాంగణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, ఐటీడీఏ సహకారంతో పాలమిత్రలకు ఎలక్ట్రానిక్ మిల్కో టెస్టర్ వినియోగంపై శిక్షణనిచ్చారు. పాల మిత్రులు గిరిజన రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ పాల నాణ్యతకు కృషి చేయనున్నారు. వీరికి గుజరాత్ రాష్ట్రంలో విజ్ఞాన యాత్రలు నిర్వహించి పాల సేకరణను పెంచేలా పాలమిత్రలను ప్రోత్సహించనున్నారు. దాణ, పాల ఉత్పత్తి, వెన్న శాతం పెంచడం లాంటి తదితర అంశాలపై మరింత శిక్షణ ఇవ్వనున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 2021న స్థాపించిన విజయ డెయిరీ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. రోజుకు 20వేల లీటర్ల పాల సేకరణ, పాల ప్యాకింగ్ చేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నది. కుమ్రం భీం జిల్లాలో ప్రస్తుత ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోజుకు 1000 లీట ర్ల చొప్పున పాల సేకరణతో ప్రారంభించిన పాలశీతలీకరణ కేంద్రం నేడు 1800 లీటర్ల సేకరణకు చేరుకున్నది. వీటిని స్ఫూర్తిగా తీసుకొని ఏజెన్సీలో మరో పాలశీతలీకరణ కేంద్రం ప్రారంభానికి ఏ ర్పాట్లు చేస్తున్నారు. పాలకు రోజురోజుకూ డిమాండ్ పెరగడంతో ఈ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోడానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. గిరిజన రైతులకు పాడి పశువులు అందించడం ద్వారా వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటికే ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి ద్వారా ఈ ప్రయత్నం ముందుకు సాగుతున్నది. ఉట్నూర్ కేంద్రంగా పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు ఐటీడీఏ స్థలం, నిధులు కేటాయించింది. దానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. త్వరలో ఉట్నూర్‌లో పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు, దానికి పాలను అందించేందుకు 20 గ్రామాల్లో కనీసం 300 లీటర్ల పాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పాల మిత్రులకు రాష్ట్ర పాడి పరిశ్రమ ద్వారా శిక్షణ ఇచ్చాం. గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకు ఐటీడీఏ పీవో చాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# పగడాల స్థావరాల రక్షణకు పరిశోధనలు

శాస్త్రవేత్తలు ఆస్ట్రేలియా పగడాల రెమ్మలను గడ్డకట్టించి వాటి లార్వాను నిల్వచేసే ప్రక్రియను కనుగొనగలిగారు. వాతావరణ మార్పుల కారణంగా పగడాల స్థావరాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రక్రియ వాటి ఉనికిని రక్షించుకోడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సముద్రపు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండడంతో సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు అస్థిరమౌతున్నాయి. అందువల్ల పగడాల దిబ్బలను ఎలా కాపాడుకోవాలో శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడేళ్లలో లా నినా తీవ్ర వాతావరణ ప్రభావంతో పగడాల స్థావరాలు నాలుగు సార్లు తమ రంగును ఉనికిని కోల్పోయాయి. గడ్డకట్టించే క్రయోజెనిక్ ప్రక్రియ వల్ల గడ్డ కట్టిన పగడాల రెమ్మలను నిల్వ చేసుకోవచ్చు. తిరిగి వాటిని ప్రవేశ పెట్టవచ్చు. కానీ ప్రస్తుత ప్రక్రియలో లేజర్స్ వంటి అత్యంత ఆధునిక శాస్త్ర సాంకేతికత చాలా అవసరం. అయితే శాస్త్రవేత్తలు క్రయోమెష్ విధానంలో చాలా తక్కువ వ్యయంతో పగడాల స్థావరాలను భద్రపర్చవచ్చుని చెబుతున్నారు. క్రయోమెష్ అంటే కృత్రిమంగా జాలిని తయారు చేయడం. ఈ మెష్ సాంకేతిక ప్రక్రియను యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా కు చెందిన కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పగడాల రెమ్మలపై మొట్టమొదటిసారి పిహెచ్‌డి విద్యార్థి నికోలాస్ జుకోవిచ్ ప్రయోగించారు. ఈ సాంకేతిక విధానం మైనస్ 320.8 డిగ్రీల ఫారన్ హీట్‌లో పగడాల లార్వాను భద్రపరచవచ్చునని పరిశోధకులు వివరిస్తున్నారు. పగడాల స్థావరాల నుంచి సేకరించిన పగడపు పురుగుపై డిసెంబర్‌లో చేపట్టిన ప్రయోగాల్లో ఆస్ట్రేలియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ సైన్సెస్ (ఎఐఎంఎస్)లో క్రయోమెష్ ప్రక్రియ ద్వారా పగడాల లార్వాను భద్రపర్చ గలిగారు.



ఇది సంక్షిప్త వార్షిక వ్యాప్తితో సమానంగా నిరూపించింది. జీవ వైవిధ్య పగడాల పురుగును సేకరించ గలిగితే భవిష్యత్తులో నిజంగా పగడాల స్థావరాలను, లార్వాలను తిరిగి సజీవంగా పునరుద్ధరించుకోగల సాధనాలను కలిగి ఉంటామని స్మిత్ సోనియన్ నేషనల్ జూ సీనియర్‌రీసెర్చ్ సైంటిస్టు మేరీ హెగెడోర్న్ పేర్కొన్నారు. ఈ సాంకేతికత భవిష్యత్తులో పగడాల స్థావరాల పునరుద్ధరణకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. క్రయోమెష్ ప్రక్రియను గతంతో హవాయిన్ పగడాల స్థావరాలపై ప్రయోగించారు. అయితే ఇందులో భారీ రకం పగడాల రెమ్మలపై ఈ ప్రయోగం ఫలించలేదు. అయితే ఆస్ట్రేలియా లోని "గ్రేట్ బారియర్ రీఫ్ కోరల్ " ( భారీ పగడాల రెమ్మలు) పై ప్రయోగాలు కొనసాగిస్తున్నారు. ఈ టెక్నాలజీ జలచర ప్రపంచానికి పునరుజ్జీవం కలిగిస్తుందని ఆశిస్తున్నారు.

# పసి ప్రాణం.. సంరక్షణే ప్రధానం



భైంసా, : భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో పిల్లల వైద్యులు ప్ర త్యేకంగా ఉంటూ శిశువులకు వైద్య పరీక్షలు అం దిస్తున్నారు. గతంలో భైంసా పట్టణంలో పిల్లల కు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ప్రైవేట్ దవాఖానల్లో టోకెన్లు తీసుకొని సాయంత్రం వరకు క్యూ లో వేచి ఉండే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్ర త్యేక చొరవతో ప్రభుత్వ ఏరియా దవాఖానలోనే శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రసవాలు చేయడంతో పాటు నవజాత శిశువులు, చిన్నారులకు ప్రత్యేక డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్‌సీయూ నవజాత శిశువుల పాలిట వరంగా మారింది. కార్పొరేట్ దవాఖానల్లో వేలకు వేలు వెచ్చించినా లభించని వైద్యం ఈ ప్రభుత్వ ఏరి యా దవాఖానలో ఉచితంగా అందుతున్నది. ఒకేసారి 10-15 మంది శిశువులకు వైద్యం అందించేలా పరికరాలు అందుబాటులో ఉన్నా యి. ప్రధానంగా నవజాత శిశువులు ఉమ్మనీరు మింగినా, ఊపిరి సరిగ్గా తీసుకోకపోయినా, ఎక్కువ బరువుతో పుట్టినా, ఊపిరితిత్తుల సమస్య తలెత్తినా ఇక్కడ చికిత్స అందిస్తున్నారు. పుట్టిన శిశువు ఉష్ణోగ్రతను సాధారణం చేయడానికి, హైడ్రోథెరపీ యూనిట్లతో కామెర్లు వంటి వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీనికితోడు చిన్నారుల్లో ఉష్ణోగ్రతలు నియంత్రించడానికి రేడియెంట్‌వార్మర్‌ను సైతం ఉపయోగిస్తున్నారు. నవజాత శిశువులతో పాటు చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో పట్టణంలోని ఏరియా దవాఖానలో ముథోల్ నియోజకవవర్గంలోని ఆయా మండలాలకు చెందిన గ్రామాల ప్రజలే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం వచ్చి ఇక్కడ సేవలు అందిపుచ్చుకుంటున్నారు. ఈ కేర్ సెంటర్‌లో, దవాఖానలో డాక్టర్లు విజయానంద్, అనిల్, ఇతర సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారు. పిల్లలకు ఏ సమయంలో ఆపద వచ్చినా క్షణాల్లో స్పందిస్తూ దగ్గరుండి చూసుకుంటూ వైద్యం అందిస్తున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశువుల కోసం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం 10-15 మంది నవజాత శిశువులకు ఏకకాలంలో వైద్య సేవలు అందిస్తున్నాం. ఎస్ఎన్‌సీయూ కేర్ సెంటర్ ద్వారా అందించే సేవలకు ప్రైవేట్ దవాఖానల్లో అయితే భారీగా ఖర్చవుతుంది. కానీ ఇక్కడ ఉచితంగా సేవలందిస్తున్నాం.

# క్లిష్టసమయంలో రాజకీయాలు వద్దు

## - మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ : 'అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. ఇటువంటి క్లిష్ట సమయంలో గవర్నర్, కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు రాజకీయాలు మాని రైతులను ఆదుకునేందుకు ముందుకు రావాలి' అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పొలాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్న జీఎస్టీతో కేంద్రం ఎంజాయ్ చేయొచ్చు కాని, ఇదే తెలంగాణ ప్రజలు, రైతులు కష్టాల్లో ఉంటే స్పందించకపోవడం దారుణమని అన్నారు. తెలంగాణ ప్రజలు దేశంలో భాగం కాదా అని ప్రశ్నించారు. ఈ విపత్కర పరిస్థితిలో గవర్నర్, కేంద్ర మంత్రులు, ఎంపీలు రాష్ట్ర ప్రజలకు, రైతులకు మద్దతుగా ఉండాలన్నారు. రైతుల కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎఫ్‌సీఐ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని పార్టీలు కలిసి రావాలని మంత్రి గంగుల పిలుపునిచ్చారు. తాను కాలునొప్పితో ఉన్నా రైతుల దయనీయ స్థితిని చూసి చలించి పొలాల్లో తిరుగుతున్నానని, ఈ సమయంలో రాజకీయాలు పక్కనపెట్టి రైతుల కోసం అన్ని పార్టీలు కలిసి రావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమిస్తే రాష్ట్రానికి గవర్నర్ వచ్చారని, ఈ క్లిష్ట సమయంలో గవర్నర్ బాధ్యత తీసుకోవాలన్నారు. ఎఫ్‌సీఐ అధికారులను పిలిచి కేంద్రంపై ఒత్తిడి పెంచి, రైతులను ఆదుకోవడంలో కలిసి రావాలని గవర్నర్‌ను కోరారు. అవసరమైతే కల్లాల వద్దకు రావాలని, తాము కూడా వచ్చి పరిస్థితులను వివరిస్తామన్నారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, తెలంగాణ రైతుల ఇబ్బందులు తొలగించమని ఎక్కని కొండ, మొక్కని బండ లేదన్నారు. ఈ సమయంలో రైతులకు అండగా రాష్ట్ర సర్కార్‌కు సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేసీఆర్ రైతులకు అండగా 10 వేల రూపాయలు ప్రకటించారని, అదనంగా కేంద్రం మరో 20 వేల రూపాయలు ప్రకటించాలని, కేసీఆర్ తడిసిన ధాన్యం కొంటామన్నారని, నిబంధనలను సడలించి ధాన్యం కొనుగోలుకు సహకరించాలని కోరారు. ఇప్పటికే కేసీఆర్ తేమశాతాన్ని 17 నుంచి 20 శాతానికి పెంచారని, దానికి కేంద్రం ఆమోదం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగానికి అకాల వర్షాలతో జరుగుతన్న నష్టంపై ఎఫ్‌సీఐ నిబంధనలు సవరించమని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పరిహారానికి అదనంగా మరో 20 వేలు ఇవ్వాలని కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాయాలని గవర్నర్‌ను కోరారు. 43 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఉన్న కేంద్రంలో రైతులను ఆదుకునేందుకు డబ్బులు లేవా, లేక కేంద్ర పెద్దలకు మనసు లేదా అని మంత్రి గంగుల కమలాకర్ ప్రశ్నించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

సూర్యాపేట : జిల్లాలో పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. కలెక్టర్‌లో అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత్‌కేశవ్‌తో కలిసి అధికారులకు ల్యాప్‌ట్యాపలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్‌లో పేపర్ రహిత పాలన కొనసాగుతోందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.



# పెళ్లి.. క్లారిటీ ఇచ్చేసిన డార్లింగ్ ప్రభాస్



ప్రభాస్ నటించిన పాన్ ఇండియా మూవీ 'ఆదిపురుష్' ప్రీ-రిలీజ్ వేడుక తిరుపతిలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేదికపైనే చినజీయార్ స్వామిజీ ప్రభాస్ బృందానికి ఆశీస్సులు అందించారు. అయితే ఇదే వేదికపై ప్రభాస్ ని వ్యక్తిగతంగా ప్రశ్నిస్తూ పెళ్లెప్పుడు? అని అడిగాడు ఓ అభిమాని. దానికి వెంటనే సరదాగా స్పందిస్తూ 'నేను తిరుపతి లో వివాహం చేసుకుంటాను" అంటూ టీజ్ చేసారు. ఈ భారీ ఈవెంట్ కోసం సుదూర తీరాల నుంచి వచ్చిన ఆడియెన్ అంతా భారీ వర్షం కారణంగా తడిసి ముద్దయ్యారు. అయినా ప్రభాస్ ఈవెంట్ ని మాత్రం వదిలిపెట్టలేదు. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలు మాట్లాడేందుకు ఆసక్తి కనబరచని ప్రభాస్ ఈసారి వేదికపై ప్రతిదీ ఓపెన్ గా అలవోకగా పెళ్లి గురించి మాట్లాడేయడంతో అభిమానుల్లో సందడి వాతావరణం నెలకొంది. చాలా కాలంగా ప్రభాస్ బయటపడడం లేదు. తన వ్యక్తిగత జీవితాన్ని దాచిపెడతాడే కానీ బహిర్గతం చేయడు. ఇది అభిమానులు మీడియా వర్గాల్లో అనేక ఊహాగానాలకు ఉత్సుకతకు దారితీసింది. ప్రీ-రిలీజ్ ఈవెంట్ లో ప్రభాస్ వ్యాఖ్య అతనిలో హాస్యం టైమింగ్ ని గొప్పగా ప్రదర్శించింది. ప్రభాస్ ఆన్సర్ నిజమైనది సముచితమైనది. ప్రభాస్ వివాహం గురించి కొనసాగుతున్న ఊహాగానాలకు ఉల్లాసభరితమైన మలుపును జోడించడం ఆసక్తిని కలిగించింది. తాజా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉత్కంఠతో పాటు అంచనాలను పెంచింది. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విజువల్ వండర్ గా ఉంటుందని ట్రైలర్ చెబుతోంది. సినీ ప్రేక్షకులలో విపరీతమైన బజ్ ని తెచ్చేందుకు అవసరమైన కంటెంట్ ఈ చిత్రంలో ఉంది. జూన్ 16న ఆదిపురుష్ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'దసరా' దర్శకుడితో మెగాస్టార్!



మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేయడం కోసం సీనియర్ దర్శకుల నుంచి జూనియర్ దర్శకుల వరకూ పెద్ద జాబితానే క్యూలో ఉంది. వాళ్ల ఆశలకు తగ్గట్టే చిరు సైతం కొత్త వాళ్లతో పనిచేయడానికి నేను సైతం సిద్ధం అంటున్నారు. కొత్త కథలు రెడీగాఉంటే వినడానికి రెడీ..మెప్పించడానికి మీరు సిద్ధమా? అంటూ సవాల్ విసురుతున్నారు. నాకు ..మీకు నచ్చితే సెట్స్ కి వెళ్లిపోవడమే ఆలస్యం అన్న తీరున మాట్లాడుతున్నారు. ఇటీవలి కాలంలో కొత్త దర్శకుల సక్సెస్ రేట్ బాగుంది. సీనియర్ల కన్నా జూనియర్లే కంటెంట్ బేస్డ్ చిత్రాలు చేసి మోత మోగిస్తున్నారు. ఈనేపథ్యంలో ఇప్పటికే చిరం జీవిని కలిసి లైన్ వినిపించిన వారు కొందరున్నారు. వశిష్ట..కళ్యాణ్ కృష్ణ..బీవీఎస్ రవి.. ప్రసన్న కుమార్ బెజవాడ..మారుతి లాంటి వారున్నారు. వీరంతా ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేసే బిజీలో ఉన్నారు. తాజాగా ఈ వరుసలోకి 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా చేరాడు. ఇటీవలే శ్రీకాంత్ కూడా చిరుకి లైన్ వినిపించారుట. నచ్చడంతో డెవలెప్ చేయమని చెప్పారుట. దీంతో శ్రీకాంత్ ఆ పనుల్లో ఉన్నట్లు తెలిసింది. అయితే ఇక్కడో ఇంట్రెస్టింగ్ విషయం ఉంది. శ్రీకాంత్ ని చిరు ఇంటికి పిలిపించిన సందర్భంలో ఇది జరిగిందని సమాచారం. 'దసరా' సక్సెస్ తర్వాత శ్రీకాంత్ ని చిరు ఇంటికి ఆహ్వానించి మాట మంతి చేసారుట. ఆసమయంలోనే మంచి స్టోరీ ఏదైనా ఉంటే చెప్పు అనగానే..అప్పటికే ఐడియా ఉన్న లైన్ వినిపంచాడుట శ్రీకాంత్. పాయింట్ బాగుంది డెవలెప్ చేయ్ అని అప్పుడే చెప్పారుట. దీంతో శ్రీకాంత్ అప్పటి నుంచి అదే పనిలో ఉన్నట్లు సన్నిహితుల నుంచి తెలిసింది. మిగతా వారికంటే శ్రీకాంత్ స్టోరీపైనే చిరు ఎక్కువగా ఆసక్తిగా ఉన్నారుట. స్టోరీ పక్కాగా ఉంటే చిరు-శ్రీకాంత్ తోనే ముందు సినిమా చేసే అవకాశం ఉంది. తొలి సినిమా 'దసరా'తోనే 100 కోట్లు రాబట్టిన దర్శకుడీయన. తొలి సినిమా అయినా సీనియర్ మేకర్ పనితనం కనిపించింది. కొత్త దర్శకుడుఅనే భావన ఎక్కడా కలగకుండా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేయడం లో నూరుశాతం సక్సెస్ అయ్యాడు. కాబట్టి చిరు-శ్రీకాంత్ ప్రాజెక్ట్ ని ఉన్న పళంగా పట్టాలెక్కించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే బుచ్చిబాబు లక్ష్యం



ఏదైనా ఛాలెంజ్ మనముందు ఉన్నప్పుడు తెలిసిన మార్గంలో లేదా తెలుసుకున్న మార్గంలో గెలుపు కోసం ప్రయత్నించడం అనేది ఒక గొప్ప లక్షణం. అలాంటి లక్షణాలు మెండుగా ఉన్న ఎస్.ఎస్.రాజమౌళి అజేయంగా తన స్థాయిని ఆస్కార్ రేంజు కు విస్తరించాడు. నేడు ప్రపంచవ్యాప్తంగా జేమ్స్ కామెరూన్ - స్పీల్ బర్గ్- క్రిస్టోఫర్ నోలాన్ పేర్ల తో పాటు దర్శకధీరుడు రాజమౌళి పేరు ను కూడా ప్రజలు తెలుసుకున్నారంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మేరునగధీరుడు కాబట్టే. చరణ్ గురించి ఆర్.ఆర్.ఆర్ తర్వాత ప్రపంచం బాగా తెలుసుకుంది. ఇప్పుడు గ్లోబల్ స్టార్ గా ఎదిగిన రామ్ చరణ్ ని డైరెక్ట్ చేయడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. అతడి తో సినిమా అనగానే ప్రపంచ స్థాయి లో అభిమానులు సాంకేతిక నిపుణుల ఎదురు చూపులు ఉంటాయి. ఖండాంతరాల్లో ప్రజలు అభిమానుల్లో భారీ అంచనాలుంటాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు సహా ఇరుగు పొరుగు రాష్ట్రాలు భాషల్లోను హిందీ బెల్ట్ లోను అంచనాల తో చరణ్ సినిమా విడుదలవుతుంది. అందుకు తగ్గట్టే ఎంపిక చేసుకునే కథాంశం.. కాస్టింగ్.. సాంకేతిక నిపుణులు .. మ్యూజిక్.. యాక్షన్ ఇలా ప్రతిదీ చాలా కీలకం. ఇప్పుడు ఇలాంటి ఛాలెంజ్ ని డేరింగ్ గా స్వీకరించి ముందుకు సాగుతున్నాడు ఉప్పెన బుచ్చిబాబు. రాజమౌళి తర్వాత శంకర్ లాంటి లెజెండరీ దర్శకుడి తో సినిమా(గేమ్ ఛేంజర్) చేస్తున్న రామ్ చరణ్ ని డైరెక్ట్ చేయడాన్ని బుచ్చిబాబు బిగ్ ఛాలెంజ్ గా తీసుకున్నాడు. అది కూడా చరణ్ తో క్రీడా నేపథ్యం ఉన్న కథాంశాన్ని ఎంపిక చేసుకోవడమే గాక చరణ్ ని ద్విపాత్రల్లో ప్రెజెంట్ చేయాలని ప్రయత్నిస్తున్నాడు. అయితే అతడు రాజమౌళి.. శంకర్ తరహా లో సమర్థంగా రామ్ చరణ్ ని ప్రెజెంట్ చేయగలడా? అంటూ నెటిజనుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇప్పటికే రకరకాల కారణాల తో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లడం ఆలస్యమైంది. ప్రస్తుతం ఉపాసన గర్భిణి కాబట్టి చరణ్ సెలవుల్లో ఉండడం తో ఇది మరికాస్త ఆలస్యమవుతోంది. అయినా కానీ తన మార్గంలో బుచ్చిబాబు ఈ గ్యాప్ ని కూడా సద్వినియోగం చేసుకునేందు కు శతవిధాలా ప్రయత్నిస్తున్నాడని సమాచారం. ఇప్పటికే చరణ్ తదుపరి సినిమా కోసం బుచ్చిబాబు ప్రీప్రొడక్షన్ పనుల్ని వేగంగా పూర్తి చేస్తున్నాడు. కాస్టింగ్ ఎంపికలు సాగుతున్నాయి. ఇక ఈ సినిమా ని కూడా పాన్ ఇండియా రేంజు కు చేర్చేందుకు అతడు ఇతర దర్శకుల మాదిరిగానే అన్ని భాషల నుంచి ప్రముఖ స్టార్లను కీలక పాత్రల కోసం ఎంపిక చేసుకుంటుండడంతో సర్వత్రా ఆసక్తిగా మారింది. ఆర్.ఆర్.ఆర్ తరహా లోనే విభిన్న భాషల నుంచి విలక్షణ తారల్ని ఎంపిక చేయడం ద్వారా సినిమాకి పాన్ ఇండియా టచ్ ఇవ్వాలనేది బుచ్చిబాబు ఎత్తుగడ. అందుకు అతడికి అవసరమైన ఫ్రీడమ్ ని చరణ్ అండ్ టీమ్ ఇచ్చారని తెలిసింది. హిందీ - తమిళం - మలయాళం- కన్నడ నుంచి పేరున్న తారల ను ఈ సినిమా కోసం ఎంపిక చేయనున్నారు. మరాఠీ థియేటర్ నుంచి టీవీ ఆర్టిస్టుల ను ఎంపిక చేస్తారని సమాచారం. బాహుబలి- ఆర్.ఆర్.ఆర్ మాత్రమే కాదు చాలా సినిమాల కు ఇటీవలి కాలంలో ఇలాంటి ఫార్ములానే అనుసరిస్తున్నారు మన మేకర్స్. ఇప్పుడు బుచ్చిబాబు అందుకు అతీతం కాదు. రేసు లో నేను సైతం అంటూ సత్తా చాటేందుకు అతడు శతవిధాలా తనవంతు ప్రయత్నం చేస్తున్నాడట. అంతిమంగా మూవీని గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే కుర్చీ అంచుకు లాక్కెళ్లే ఉత్కంఠ... ఎమోషనల్ కంటెంట్ తో తెరకెక్కించేందుకు ఫ్రేమ్ టు ఫ్రేమ్ ప్రీవర్క్ చాలా చేశాడని తెలిసింది.

# స్టైలిష్‌గా పిస్తోల్‌తో గాండీవధార అర్జున..

టాలీవుడ్ యువ హీరో వరుణ్‌తేజ్ నటిస్తున్న తాజా చిత్రం గాండీవధారి అర్జున. ఎ12గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో ఏజెంట్ ఫేం, మోడల్ సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే మేకర్స్ లాంఛ్ చేసిన గాండీవధారి అర్జున ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ది ఘోస్ట్ ఫేం ప్రవీణ్ సత్తారు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా అదిరిపోయే లుక్‌తో ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఆగస్టు 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఫస్ట్ లుక్‌లో యాక్షన్ అవతార్‌లో కనిపించిన వరుణ్ తేజ్ ఈ సారి మాత్రం స్టైలిష్ షూట్‌లో చేతిలో పిస్తోల్ పట్టుకొని కనిపిస్తున్నాడు. గాండీవధారి అర్జున చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. యాక్షన్ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. విమలారామన్, నాజర్, వినయ్ రాయ్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా డబ్బింగ్ కూడా షురూ అయినట్టు ఓ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతున్నాయని ఇప్పటికే వరుణ్ ట్రైనింగ్ సెషన్ ఫొటోలతో తెలిసిపోతుంది. వరుణ్‌తేజ్ పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్స్ టీంతో నేతృత్వంలో శిక్షణలో ఉన్నప్పుడు తీసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ సినిమా కథానుగుణంగా యూరప్, బుడాపెస్ట్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌తోపాటు పలు లొకేషన్లలో షూట్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్.



# భోళా శంకర్ ఆంధ్ర రైట్స్.. అన్ని కోట్లా?



సినిమాల్లో కి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత రాకెట్ వేగం తో సినిమాల మీద సినిమాలు చేస్తూ దూసుకు పోతున్నారు మెగాస్టార్ చిరంజీవి. గత సంక్రాంతి కి వచ్చిన వాల్తేరు వీరయ్య మూవీ తో కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు 'భోళా శంకర్' అనే సినిమా ను చేస్తున్నారు. మాస్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ చిత్రం పై అంచనాలు భారీ గా ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవి హీరో గా నటించిన 'భోళా శంకర్' మూవీ ని మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్నాడు. మాస్ ఎంటర్టైనర్ కావడం తో ఈ చిత్రం ఆరంభం లోని అందరి దృష్టిని ఆకర్షించింది. అందుకు తగ్గట్లుగానే దీని నుంచి వచ్చిన అప్డేట్ల కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఫలితం గా ఈ చిత్రం పై ఉన్న హైప్ మరింత పెరిగిపోయింది. 'భోళా శంకర్' మూవీ ని ఆగస్టు 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. దీనికి సమయం దగ్గర పడటంతో చిత్ర యూనిట్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను శరవేగంగా జరుగుతుంది. అదే సమయంలో నిర్మాతలు ఈ సినిమా బిజినెస్ను మొదలు పెట్టేశారు. ఇందులో భాగంగానే తాజాగా ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ఏరియాల హక్కుల ను ఫ్యాన్సీ రేటు కు అమ్మినట్లు తాజాగా ఓ న్యూస్ ఫిలిం నగర్ లో హల్చల్ చేస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం... 'భోళా శంకర్' మూవీ ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ఏరియాల రైట్స్ కలిపి 45 కోట్ల రూపాయల కు అమ్ముడుపోయినట్లు తెలిసింది. అందులో నూ ఒక్క వైజాగ్ రైట్స్ మాత్రమే ఏకంగా 10 కోట్లు పలికినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. వాల్తేరు వీరయ్య మూవీ కి మాత్రం ఆంధ్ర ప్రదేశ్ మొత్తం లో 54 కోట్ల రూపాయల బిజినెస్ జరిగింది. క్రేజీ కాంబినేషన్లో రూపొందుతున్న 'భోళా శంకర్' మూవీ లో చిరంజీవి టాక్సీ డ్రైవర్ గా నటిస్తున్నారు. ఆయన సోదరిగా కీర్తి సురేష్.. హీరోయిన్ గా తమన్నా భాటియా గా నటిస్తున్నారు. సుశాంత్ కీలక మైన పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై సుంకర రామబ్రహ్మం నిర్మిస్తున్నారు. దీనికి మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం ఆగస్టు 11న విడుదల కానుంది. ఇది తమిళ చిత్రం వేదాళం కు రిమేక్ గా రాబోతున్న విషయం తెలిసిందే.

సినిమాల్లో కి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత రాకెట్ వేగం తో సినిమాల మీద సినిమాలు చేస్తూ దూసుకు పోతున్నారు మెగాస్టార్ చిరంజీవి. గత సంక్రాంతి కి వచ్చిన వాల్తేరు వీరయ్య మూవీ తో కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు 'భోళా శంకర్' అనే సినిమా ను చేస్తున్నారు. మాస్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ చిత్రం పై అంచనాలు భారీ గా ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవి హీరో గా నటించిన 'భోళా శంకర్' మూవీ ని మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్నాడు. మాస్ ఎంటర్టైనర్ కావడం తో ఈ చిత్రం ఆరంభం లోని అందరి దృష్టిని ఆకర్షించింది. అందుకు తగ్గట్లుగానే దీని నుంచి వచ్చిన అప్డేట్ల కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఫలితం గా ఈ చిత్రం పై ఉన్న హైప్ మరింత పెరిగిపోయింది. 'భోళా శంకర్' మూవీ ని ఆగస్టు 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకురాబో తున్నారు. దీనికి సమయం దగ్గర పడటంతో చిత్ర యూనిట్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను శరవేగంగా జరుగుతుంది. అదే సమయంలో నిర్మాతలు ఈ సినిమా బిజినెస్ను మొదలు పెట్టేశారు. ఇందులో భాగంగానే తాజాగా ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ఏరియాల హక్కుల ను ఫ్యాన్సీ రేటు కు అమ్మినట్లు తాజాగా ఓ న్యూస్ ఫిలిం నగర్ లో హల్చల్ చేస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం... 'భోళా శంకర్' మూవీ ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ఏరియాల రైట్స్ కలిపి 45 కోట్ల రూపాయల కు అమ్ముడుపోయినట్లు తెలిసింది. అందులో నూ ఒక్క వైజాగ్ రైట్స్ మాత్రమే ఏకంగా 10 కోట్లు పలికినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. వాల్తేరు వీరయ్య మూవీ కి మాత్రం ఆంధ్ర ప్రదేశ్ మొత్తం లో 54 కోట్ల రూపాయల బిజినెస్ జరిగింది. క్రేజీ కాంబినేషన్లో రూపొందుతున్న 'భోళా శంకర్' మూవీ లో చిరంజీవి టాక్సీ డ్రైవర్ గా నటిస్తున్నారు. ఆయన సోదరిగా కీర్తి సురేష్.. హీరోయిన్ గా తమన్నా భాటియా గా నటిస్తున్నారు. సుశాంత్ కీలక మైన పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై సుంకర రామబ్రహ్మం నిర్మిస్తున్నారు. దీనికి మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం ఆగస్టు 11న విడుదల కానుంది.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com